# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

### వేసవి సంచిక : జులై - ఆగస్టు 2022




## TFAS New Board of Trustees for 2022-2024


**Telugu Jyothi**
July - August 2022

A Literary Magazine from
**Telugu Fine Arts Society**






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
ntheivakuma@ft.newyorklife.com

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

75 Azadi Ka Amrit Mahotsav

తల్లీ భారతి వందనం..
నీ ఇల్లే నందనం..
మేమంతా మీ పిల్లలం..
నీ చల్లని ఒడిలో మల్లెలం



## అత్మీయులందరికీ

## 75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**From**

**TFAS Executive Committee**

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

## 2022 దీపావళి తెలుగు జ్యోతి ప్రత్యేక సంచిక: పోటీ ప్రకటన

### తెలుగు కథలకీ కవితలకీ ముగ్గులకీ స్వాగతం

**బహుమతులు: కథలకి $100, $50; కవితలకి $50, $25**

**ముగ్గుల పోటీలకి: $50, $25 బహుమతులు**

**ఈ సంవత్సరానికి కొంగ్రొత్త పోటీలు - ముగ్గుల పోటీలు (18 ఏళ్ళ లోపు యువతీ యువకులకు)**

**Muggulu (Rangoli) Competition (for youth below 18 years)**

**రచనలైనా, ముగ్గులైన September 15, 2022 లోపల tjarticles@tfas.net కి పంపండి.**

పోటీలకి కాకుండా సాధారణ ప్రచురణ కోసం:

* మీ పిల్లల చేత తెలుగులో కానీ English లో కానీ పసందైన కథలూ కబుర్లూ ఏవైనా వ్రాయించి పంపండి.

రచనలకి కొన్ని షరాలు:

- రచనలు Unicode లో కానీ లేఖిని లాంటి utility లో కానీ టైపు చేసి పంపాలి.
- కథలు single space లో ఎనిమిది (8) పేజీలు మించ కూడదు.
- బహుమతి పొందని రచనలని వీలుని బట్టి తెలుగు జ్యోతిలో సాధారణ ప్రచురణకి వాడతాము.
- ఇప్పటి దాకా తెలుగు జ్యోతికి పంపిన రచనలేవీ ఈ సంవత్సరం పోటీలో మళ్ళీ పరిశీలించము.
- ముగ్గులు మీకిష్టమైన తరహాలో (any style) వేయవచ్చు. 8.5 x 11 సైజ్ లేదా 11 x 17 సైజ్ కాగితం/ఆర్ట్ పేపర్ పైనైనా వేసి, డిజిటల్ ఇమేజ్ (high-resolution digital image in png/jpg format) మాకు పంపగలరు.
- మీ రచన/ముగ్గుతో పాటు మీ ఊరూ, పేరూ, చిరునామా, email address, మీ పరిచయం, ఇది మీ సొంత రచన/ముగ్గు అనీ, మఱింకెక్కడా ప్రచురించలేదని మీ ధ్రువీకరణ పంపాలి.
- తెలుగు కళా సమితి (TFAS) కార్య వర్గ సభ్యులూ, తెలుగు జ్యోతి సంపాదక సమితి సభ్యులూ, వారి కుటుంబ సభ్యులూ బహుమతులకి అర్హులు కారు.

### మఱిన్ని వివరాలకి సంప్రదించండి

| | | | |
|---|---|---|---|
| ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ | 973 525 5201 | రాచకుళ్ల మధు | 201 312 1305 |
| ఉప్పల సుధాకర్ | 732 491 6503 | అన్నదానం రవి | 917 355 5503 |
| తాడేపల్లి కుమార్ | 732 586 9320 | దాసరి అనురాధ | 908 907 1502 |
| బొగ్గవరపు లవ | 732 668 2935 | పులిపాక శ్రీదేవి | 610 401 5458 |
| తాతా వేంకట సత్య | 973 985 3409 | | |

# న్యూజెర్సీ తెలుగు కళా సమితి కి నూతన కార్యవర్గం

న్యూజెర్సీ లో ప్రముఖ తెలుగు సంఘం అయిన తెలుగు కళా సమితి కి మే నెల 12,13 తేదీలలో హోరాహోరీగా జరిగిన ఎన్నికలల్లో అధ్యక్షునిగా శ్రీ రాచకుళ్ళ మధు తన సమీప ప్రత్యర్థి పై సుమారు 335 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. న్యూజెర్సీ లో తెలుగుభాషా సంస్కృతుల పరిరక్షణ, పరివ్యాప్తి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తనకు ఈ అవకాశం కల్పించిన సభ్యులకు శ్రీ రాచకుళ్ళ మధు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ ట్రస్టీలుగా శ్రీ అన్నదానం రవి, శ్రీమతి యలమంచిలి బిందు, శ్రీమతి దాసరి అనూరాధ మరియు శ్రీ చెరువు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రస్టీలుగా శ్రీమతి దేవులపల్లి సుధ, శ్రీమతి పులిపాక శ్రీదేవి, శ్రీమతి కామరాసు జ్యోతి మరియు శ్రీ నాగ వెలిశాల మహేందర్ గెలుపొందారు.

2022-24 సంవత్సర కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నికల నిర్వహణాధికారి శ్రీ పోలేపల్లి శంకరరావు గారు ప్రకటించారు. అధ్యక్షునిగా శ్రీ రాచకుళ్ళ మధు , ఉపాధ్యక్షులుగా శ్రీమతి దాసరి అనూరాధ, కార్యదర్శిగా శ్రీ అన్నదానం రవి, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీమతి యలమంచిలి బిందు, మరియు కోశాధికారి గా శ్రీ చెరువు శ్రీనివాస్, యువజన కార్యదర్శిగా శ్రీమతి దేవులపల్లి సుధ, సామాజిక కార్యదర్శిగా శ్రీమతి పులిపాక శ్రీదేవి, సర్వసభ్య కార్యదర్శిగా శ్రీమతి కామరాసు జ్యోతి మరియు సాంకేతిక కార్యదర్శిగా శ్రీ నాగ వెలిశాల మహేందర్ మే నెల 18 వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు.

# Telugu Fine Arts Society
# తెలుగు కళా సమితి

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
http://www.tfas.net P.O Box 278 Edison NJ 08818-0278



**Board of Trustees 2022-2024**

**President**
Madhu Rachakulla
president@tfas.net

**Vice President**
Anuradha Dasari
vicepresident@tfas.net

**Membership Services**
Jyothi Kamarasu
membership@tfas.net

**Secretary**
Ravi Annadanam
secretary@tfas.net

**Treasurer**
Srinivas Cheruvu
treasurer@tfas.net

**Cultural Services**
Bindu Yalamanchili
events@tfas.net

**IT Services**
Naga Mahendar Velishala
it@tfas.net

**Community Services**
Sreedevi Pulipaka
community@tfas.net

**Youth Services**
Sudha Devulapalli
youth@tfas.net

**Advisors**
Dr. Hari Eppanapally
Radha Kasinadhuni
Dr. Satyaveni Rao
Seshu Tatikatla

**Telugu Jyothi**
Vignan Kumar Utukuri
Editor


## అధ్యక్షుని కలం నుండి



తెలుగు కళా సమితి సభ్యులకు, ఆత్మీయులకు మరియు శ్రేయోభిలాషులకు 75 వ భారత స్వాతంత్ర్య దినోత్సవము మరియు వినాయక చవితి శుభాకాంక్షలు. తెలుగు కళా సమితి నూతన కార్యవర్గం 2022-24 కాలానికి జూన్ నెల 1 వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించింది. రాబోవు రెండు సంవత్సరాల కాలంలో సృజనాత్మకమైన, వినూత్నమైన కార్యక్రమాలను నిర్వహించటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ప్రముఖ వేదకవి, శతకకారుడు, తెలుగు భాషా,సాహిత్య రంగాలలో విశిష్ట కృషి చేసిన శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారితో జూన్ నెల 3 వ తేదీన తెలుగు శతకసాహితీ వైభవం మీద సాహితి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాము. ఈ తెలుగు సాహితీ సమావేశానికి దాదాపుగా 100 మందికి పైగా సాహితీ ప్రియులు 3 గంటల పాటు ఆసక్తితో, ఉత్సాహంగా కదలకుండా కూర్చుని సభని జయప్రదం చేశారు. ఈ సాహితీ సదస్సులో తెలుగు కళా సమితి కార్యవర్గం వారు స్వయంగా ఇంట్లో తాము వండిన వంటకాలతో అందరకు ఆహార ఏర్పాట్లు చేసారు.

తెలుగు కళా సమితిలో తొలిసారిగా శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారు రచించి, పాడిన కృతులపై శ్రీ గరికపాటి ప్రభాకర్ గారితో జూన్ నెల 25 వ తేదీనుండి సుమారు 6 వారాల పాటు సంగీత శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమానికి 36 మంది సంగీతాభిమానులు నమోదు చేసుకొని విశేష స్పందన కనపరచారు.
తెలుగు కళా సమితి వేసవి వన భోజనాలు, ఆదివారం, జులై 31వ తేదిన న్యూజెర్సీ రాష్ట్రం, సేరెవిల్లే పట్టణంలోని బర్క్స పార్క్ లో చక్కని ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది పైగా ప్రవాసాంధ్రులు, యువతీ, యువకులు, మహిళలు, పెద్దలు, పిల్లలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

సెప్టెంబర్ నెల 17వ తేదీన గాన విద్యా ప్రవీణ శ్రీ గరికపాటి ప్రభాకర్ గారితో స్వర రాగావధానం అనే సంగీత ప్రధానమైన కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టాము. సంగీతాభిమానులందరూ ఈ శాస్త్రీయ సంగీత కార్యక్రమాన్ని అలరించవలసిందిగా కోరుకుంటున్నాము.

తెలుగు కళా సమితి కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు కష్టపడుతున్న వాలంటీర్స్ కు, ఆర్థిక సహాయం చేసిన దాతలకు, ప్రచారం చేస్తున్న మీడియా ప్రతినిధులకు, సంఘీభావం తెలియచేసిన వివిధ జాతీయ తెలుగు సంఘాల ప్రతినిధులకు, తెలుగు కళా సమితి కార్యవర్గం సహచర సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియ చేస్తున్నాను.

మీ అందరి సహాయ సహకారాలతో మరిన్ని చక్కటి కార్యక్రమాలు చేయాలని మా సంకల్పం. మీ విమర్శలని , సలహాలని పంపించాలని నా మనవి .

మీ

**రాచకుళ్ళ మధు.**
అధ్యక్షులు, తెలుగు కళా సమితి
201-312-1305

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి | 6 |
| సంపాదకీయం | 8 |
| ఆత్మీయ బంధం —— మొహమ్మద్ అఫ్సర వలీషా | 10 |
| మేలుకో మిత్రమా —— కోట మహాలక్ష్మి | 13 |
| శ్రీ జొనవవిత్తుల వారి  సాహితి సమావేశం | 15 |
| చిన్నారి స్నేహం —— భాగవతుల మానస | 18 |
| అంతర్నేత్రం —— రాంభక్త పద్మావతి | 19 |
| మగువేగా మగవాడికి మధుర భావన —— యలమర్తి అనూరాధ | 21 |
| తెలుగు కళా సమితి వారి  వేసవి వన భోజనాలు | 24 |
| ఓ రవీ!  —— దేవులపల్లి దుర్గా ప్రసాద్ | 28 |
| సామూహిక మారణకండ!  —— జడా సుబ్బా రావు | 29 |
| మగువా! లోకనికి తెలిసేనా నీ విలువా!  —— కోట మహాలక్ష్మి | 31 |
| అనుబంధం —  నామని సుజనాదేవి | 32 |
| అదిగో పులి —— కొయిలాడ రామ్మోహన్ రావు | 36 |


Opinions expressed in this volume are those of the authors and not of TFAS.

# సంపాదకీయం

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు ఈ ఆగస్ట్ 15 కి . "ఆజాదీ కా అమృత మహోత్సవ్" అని ఆర్భాటంగా జరుపుకున్నాం, ప్రపంచమంతటా. దేశ విఛ్ఛిన్నం కాకుండా, నియంతృత్వానికి లొంగి పోకుండా, ఒక శాంతియుతమైన ప్రజా స్వామ్యంగా, ప్రజా శ్రేయస్సే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్న దేశంగా 75 ఏళ్ళు కాపాడుకున్నాం మనని మనం. విద్యా రంగంలో కానీ, సాంకేతిక రంగంలో కానీ, ప్రజా సంక్షేమం లో కానీ చాలా చాలా దేశాల కన్నా ముందున్నాం మనం.

Ask not what the country has done for you, but ask what you have done for the country అన్నాడు President Kennedy. ఆ ప్రశ్న భారత దేశం వేసుకుంటే, భారత దేశం ప్రపంచానికేంచేసిందీ అని ప్రశ్నిస్తే, సమాధానాలు అనేకం చెప్పచ్చు. అందులో ముఖ్యంగా స్ఫురణకి వచ్చేది గాంధీ తత్వం. ఆ తత్వంలో శాంతియుత పోరాట పద్ధతి, అహింస, మత సామరస్యం ఎన్నో ఉన్నాయి. వాటన్నిటిలోకీ ముఖ్యమైనది స్వతంత్రానికి స్వేఛ్ఛకీ ఉన్న తేడాని ఎత్తి చూపి, మనిషికి కావలసినది స్వతంత్రం, స్వేఛ్ఛ కాదు అని స్పష్టంగా తెలియజేయడం. స్వతంత్రం అంటే స్వ తంత్రం. దానికి Self control, అని కనీ self rule అని కానీ అర్థం చెప్పుకోవచ్చు. స్వ ఇఛ్ఛ స్వేఛ్ఛ. అంటే ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం. ఆ రెండింటి మధ్యా కల తేడా తెలియడం వలననే, స్వతంత్రంగా వ్యవహరించబట్టే, మన దేశం మిగతా చాలా దేశాలలాగా విఛ్ఛిన్నం కాకుండా, బొక్క బోర్లా పడకుండా నిలిచింది అని నేను నమ్ముతున్నాను.

స్వ తంత్రం, Self Control, లో రెండు భాగాలు. ఒక బాధ్యత గల పౌరుడిగా ఏమేమి చేయాలీ అవి చేయడం ఒక భాగం. ఏమేమి చేయకూడదో అవి చేయకుండా ఉండడం మఱొక భాగం. స్వాభిమానం, స్వమత గౌరవం ఎంత ముఖ్యమో పర మతంపై, పర మతస్థులపై చులకన లేక పోవడం కూడా అంతే ముఖ్యం.

మన ప్రభుత్వం కానీ పౌరులు కానీ స్వతంత్రంగా ఉండటానికి ఏమేమి చేయాలో అవి  ఏమిటో బాగానే అర్థం చేసుకున్నారని చెప్పచ్చు. అందువలననే దేశం దాదాపు నిరంతరాయంగా ముందుకు సాగుతోంది. తమని తాము నియంత్రించుకోలేక చాలా చాలా దేశాల లాగా విఛ్ఛిన్నం కాలేదు, వెనుక బడి పోలేదు. ఆర్థికంగా, సామాజికంగా, వైజ్ఞానికంగా అన్ని విధాలా ముందుకి సాగుతోనే ఉన్నాము.


కానీ పరమత ద్వేషానికి దూరంగా మాత్రం ఉండడంలేదేమో అనిపిస్తుంది. మతపరమైన విద్వేషాలూ కొట్లాటలూ  లేని రోజు లేదంటే అతిశయం కాదేమో. పరమతస్థులని పరదేశపు agents లాగా చిత్రించి వారిని హింసించడాన్ని మనం నియంత్రించగలిగిన నాడే మనకి సంపూర్ణ స్వతంత్రం వచ్చినట్లనుకోవాలి. ఆ రోజు ఎప్పుడొస్తుందో మఱి.

## సంపాదక వర్గం

**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (సంపాదకులు),  ఉప్పల అనంత సుధాకర్, తాడేపల్లి కుమార్,**
**తాతా వేంకట సత్య ప్రభాకర మూర్తి , తిప్పాభొట్ల రవిశంకర్, బొగ్గవరపు లవకుశ**

## తెలుగు కళా సమితి ప్రతినిధులు

**దాసరి అను**



**సభ్యులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.**

**మహారాజ పోషకులు శ్రీమతి కొల్లూరి గిరిజ, శ్రీ కొల్లూరి రామ్ గార్లు**

icon
TECHNICAL GROUP

# ఆత్మీయ బంధం

## మొహమ్మద్ అఫ్సర వలీషా

కాలు గాలిన పిల్లిలా ఇంట్లో నుండి వాకిట్లోకి వాకిట్లో నుండి ఇంట్లోకి తిరుగుతున్నది దేవిక. షుగర్ ఉన్న మనిషి టైంకి తినకపోతే ఎలాగా. మధ్యానమనగా వెళ్ళారు ఒక ఫ్రెండ్ ను కలిసి వస్తానని, రాత్రి అయిపోతుంది ఎందుకంటే చెప్పరు, ఒకటికి రెండు సార్లు అడీగి ఎదుటి వారిని ఇబ్బంది పెట్టే మనస్తత్వం కాదు దేవికది. చెబితే వింటుంది లేక పోతే మౌనంగా ఉండి పోతుంది. ఆడవాళ్ళందరూ అరుదుగా తొడిగే మౌనాభరణమది. మగవాళ్ళ వరమది.

గేటు చప్పుడుకు ఎదురెళ్లి అడిగింది "ఇంత ఆలశ్యం చేశారేమిటి మీ ఆరోగ్యం ఏం కాను, ఇంత ఆలశ్యం చేసుకుంటే ఎలా అంది ఆదుర్దాగా".

శ్రీధర్ కాళ్ళు కడుక్కుని లోపలికి రాబోతూ "ఎందుకంత కంగారు అన్నాడు. భార్య ఆందోళన చూసి. బాత్రూమ్ లోకి వెళ్ళి స్నానం చేసి వస్తూ స్నేహితుణ్ణి కలిసి వస్తానన్నాను కదా" అన్నాడు భోజనానికి కూర్చుంటూ సౌమ్యంగా. చాలా మంది మగవారికి లేని ఆడవారి సౌభాగ్యమది.

ఇద్దరూ భోజనాలు కానిచ్చేశాక గబ గబ వంటిల్లు సర్దేసి వచ్చి భర్త పక్కన కూర్చుంది. తాంబూలం అందిస్తున్న భార్య ముఖంలోకి తదేకంగా చూస్తూ "ఈ రోజు నా స్నేహితుల్లో ఒకతని భార్య చనిపోయింది అన్నాడు."

"అయ్యో ఎలా జరిగింది అంది బాధగా" దేవిక.

"సడెన్ హార్ట్ ఎటాక్" అన్నాడు ఏదో ఆలోచిస్తూ. .

"ఇద్దరూ చిలకా గోరింకల్లా ఉంటారని ఒకరిని విడిచి మరొకరు ఉండరని పదే పదే చెబుతుంటాను కదా నీతో, వాళ్ళే అన్నాడు సాలోచనగా".

"అయ్యో ఎంత పాపమండి చక్కని జంటను విడదీశాడా భగవంతుడు" అంది దేవిక మరింత బాధగా. ఆ రాత్రి ఇద్దరికీ కలత నిద్రే అయింది.

మర్నాడు దేవిక బట్టలు ఉతకబోతూ శ్రీధర్ ఫ్యాంటు జేబులో ఏవో కాగితాలు ఉంటే తీసి ఓ పక్కన పెడుతుంటే అందులో రాణి అనే పేరు మీద డబ్బులు కట్టిన పాసుపుస్తకం కనబడింది. ఎవరై ఉంటారా అని ఓ సెకను ఆలోచనలో పడి వెంటనే తన పనిలో నిమగ్నమై పోయింది.
మధ్యాహ్నం భోజనానికి వచ్చిన శ్రీధర్ ఆరుతున్న బట్టలు చూసి కంగారుగా "బట్టల్లో అవసరమైన కాగితాలు ఉండాలి చూశావా అన్నాడు"

"ఆ తీసి అల్మారాలో పెట్టానండి అంది" కనీసం మాట మాత్రమైనా ఎవరు అని అడగక.
"హమ్మయ్య " అనుకున్నాడు మనసులో శ్రీధర్.

ఒక రోజు శ్రీధర్ భార్యతో సరదాగా కబుర్లు చెబుతూ చెబుతూ గుండెల్లో నొప్పి వచ్చి పడిపోయాడు. పక్క వాళ్ళ సాయంతో ఆటోలో తీసుకెళ్ళే లోగా ప్రాణాలు విడిచాడు. దేవిక కొయ్యబారిపోయి స్థాణువయి లోకమంతా అంధకారమై పోయినట్లైంది.

పక్క వాళ్ళే చుట్టాలకు, హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తున్న కొడుకూ కోడలు రాధా, గౌతమ్ లకు తెలియచేశారు. ఈ హఠాత్పరిణామానికి ఇద్దరూ గగ్గోలు పెడుతూ వచ్చారు.

కొడుకును హత్తుకుని ఘొల్లుమంది దేవిక. జరగాల్సిన కార్యక్రమాలన్నీ ఎవరి ప్రమేయం లేకుండానే జరిగిపోయాయి. చుట్టాలందరూ దేవికను అనునయించి "అసలే నోట్లో నాలుక లేనిది, అన్నీ భర్తే చూసుకునేవాడు, ఎలా బ్రతుకు తుందో అనుకుంటూ వెళ్ళి పోయారు."

దేవికకు ఒకే సారి లోకమంతా చీకటి ఆవరించినట్లైంది. కొడుకూ కోడలు వెళ్ళి పోతే తన పరిస్థితి ఏంటి ఆ దేవుడు ప్రేమాను రాగాలన్నీ రంగరించి ఒకే బంధంగా ఇమిడ్చి అంతలోనే ఏ సంబంధం లేనట్లు విడదీసి ఎందుకీ దొంగాట

ఆడుతాడు అనుకుంటూ గుండెలవిసేలా ఏడ్చింది శ్రీధర్ ను తలుచుకొని.

రాధ వంటగదిలో ఉంది. బాబు రోహిత్ ఆడుకుంటూ హాలులోనే పడుకుండి పోయాడు.

ఏమీ తోచక గౌతమ్ తండ్రి గదిలో అడుగు పెట్టాడు బాధగా. మంచంమీద ఏడ్చి ఏడ్చి అలసి పడుకుని ఉంది దేవిక. ఒక్క సారి తండ్రి గుర్తొచ్చి కళ్ళ నీళ్ళు ఆగలేదు గౌతమ్ కు.

ఒక్కడే కొడుకని చాలా గారాబంగా, క్రమశిక్షణగా పెంచారు గౌతమ్ ను శ్రీధర్, దేవిక లు. ఉన్నత చదువులు చదివించి దూరపు బంధువుల అమ్మాయి రాధతో పెళ్లి చేశారు. రాధ అందంతో పాటు చదువు కున్నది. హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తున్నది. గౌతమ్ ఉద్యోగం అక్కడే కాబట్టి కాపురం ఇద్దరికీ అక్కడే పెట్టించారు తమ గూర్చి ఏమాత్రం ఆలోచించ వద్దని మేమిద్దరం ఒకరికి ఒకరం తోడున్నామని.

ఆ మాట గుర్తు రాగానే ఒంటరైన తల్లిని చూడగానే దుఃఖం తన్నుకు వచ్చింది గౌతమ్ కు. కళ్ళు తుడుచుకుని తండ్రి చదువుకునే పుస్తకాల అలమార నుండి పుస్తకం తీయబోతుంటే పుస్తకాల మధ్య నుండి ఒక కవరు జారి పడింది.

ఏమిటా అని తెరిచాడు. అందులో ఒక పాసు పుస్తకం, ఉత్తరం ఉన్నాయి. ఆశ్చర్యంగా ఉత్తరం తీసి చదవసాగాడు.

"బాబూ గౌతమ్" అని తన పేరు మీద తండ్రి ఎందుకు ఉత్తరం వ్రాశాడో అర్థం కాక ఆతృతగా తన కళ్ళు అక్షరాల వెంటపడి పరుగులు తీశాయి.

పోయిన సారి నీవు కోడలు మనవడు నా రిటైర్ మెంట్ కు ఇంటికొచ్చి నప్పుడు ఓ వారం రోజులు మాతో ఉండేసరికి మా సంతోషాలకు అవధులు లేవు. మనవడితో మనసారా సరదాగా గడిపాము. నీతో కోడలితో బాబుతో గడిపామన్న తృప్తికి అవధులు లేవు. ఆ సంతోష జలపాతంలోనే ఓ నాడు నా ఆశల నావ మునిగి తలక్రిందులయ్యింది. అనుకోకుండా నీవు, కోడలు వాగ్వివాదం చేసుకోవడం నా చెవులారా విన్నాను. " నాన్న రిటైర్ అయ్యారు మనతో తీసుకెళదామని నీవు, ససేమిరా మనతో వద్దని కోడలు, నీవు మాగురించి తనతో వేడుకోవడం, నాకు చాలా బాధనిపించింది.
ప్రస్తుతానికి ఇద్దరం హాయిగా ఉన్నాము కలిసి మెలసి. కానీ కాలం ఎన్నాళ్ళు అలా మమ్మల్ని ఉండనిస్తుంది. భార్యాభర్తలు ఒకేసారి చనిపోయిన వారు ఎంత అదృష్టవంతులు. ఎందరికి ఆ వరం లభిస్తుంది. ముందు మీ అమ్మ పోతే నేను ఎలాగోలా కాలం వెళ్ళదీయ గలను. మరి ముందు నేను పోతే మీ అమ్మ పరిస్థితి ఏంటి తప్పని పరిస్థితి లో మీ దగ్గరే ఉండాలి. తను ఎలాంటిదో నీకు పూర్తిగా తెలియదు.
"నా తరువాత చాలా ఆలశ్యంగా పుట్టిన మీ బాబాయి నాకు చాలా అలవాటు, అమ్మా నాన్నా యాక్సిడెంట్ లో చనిపోతూ తనను నాకప్ప చెప్పారు. పెళ్లి లో ఈ మాట మీ అమ్మ తో ఎలా చెప్పాలా అని ఆలోచిస్తుంటే" మీ అమ్మే అంది "నాకు ఈ బాబు చాలండి ఇక పిల్లలు వద్దు మనకు" అని అంటుంటే ఆశ్చర్య పోయాను. స్థలం అమ్మిన డబ్బు తన పేరుమీద వేస్తే ఒప్పుకోదని తన పేరు ముందు ఉండే దేవికా తీసేసి చివర ఉన్న రాణి పేరు తో వేశాను. పొరపాటున ఒక రోజు పాస్ బుక్ చూసినా వేరే ఆడదాని పేరు మీద మీరు డబ్బు వేయడం ఏమిటని నిలదీసేది. కనీసం అడగను కూడా లేదు అంతటి మహా సాధ్వి తను. అలాంటి తను కొడుకూ కోడలికి భారమని అనుకోకూడదు. అందుకే చాలా రోజుల నుండి ఆలోచించి ఓ స్థలం అమ్మి పది లక్షలు మీ అమ్మ పేర బ్యాంకు లో ఫిక్స్ డ్ వేశాను నెల నెలా దాని మీద వచ్చే డబ్బు కోడలికి చెందేలా ఏర్పాటు చేశాను. ఇల్లు మనవడి పేరు మీద వ్రాసేశాను. మీ అమ్మ ఖర్చులకు తను బ్రతికున్నాళ్ళు నా పెన్షన్ ఎలాగూ వస్తుంది. కళ్ళల్లో పెట్టుకుని చూసుకునే నీవుండగా ఈ జన్మకిది చాలదా మాకు. ఈమధ్యనే గుండెల్లో నొప్పి గా ఉందని డాక్టర్ దగ్గర కెళ్తే "మీకు తెలియకుండానే చిన్న స్ట్రోక్ వచ్చింది సార్ మళ్ళీ సారి వస్తే కష్టం జాగ్రత్త గా ఉండండి" అని మందులు వ్రాసిచ్చారు. ఏమో మాయదారి ప్రాణం

ఎప్పుడు ఆ దేవుడు నన్ను పిలిపించుకుంటాడో తెలియదు. ముందు జాగ్రత్త కోసం వ్రాసి పెట్టాను. మరు జన్మంటూ ఉంటే మిమ్మల్నే భార్యా కొడుకుగా ఇమ్మని ఆ భగవంతుని మనసారా కోరుకుంటూ శెలవు నా హృదయ ఘంటిక ముద్దుల రోహిత్ కి లెక్క లేనన్ని ముద్దులు".
గౌతమ్ ఆగని కన్నీటితో అక్షరాలన్నీ ఓదార్పులనే ఆరాటంతో కరిగి పోతుంటే ఉత్తరాన్ని హృదయానికి హత్తుకుని తండ్రి నే హత్తుకున్నంత అనుభూతికి లోనయ్యాడు.
ఎప్పుడూ గొడవే రాధతో తలి దండ్రుల విషయంలో గౌతమ్ కు. ఆమె స్నేహితులు ఆమెకు "అత్తామామలు మీ దగ్గరుంటే ఎప్పుడూ వాళ్ళు మిమ్మల్ని ఏదో విధంగా సాధిస్తుంటారు అన్న బీజం రాధ మనసులో బలంగా నాటేశారు". అందుకే తల్లి దండ్రులను మనతో తీసుకుని వెళ్దామన్న ప్రతిసారీ ససేమిరా వద్దు అని గొడవ పడుతున్నది. ఇప్పుడు తల్లి ఒంటరిదయ్యింది. ఎలాగైనా రాధను ఒప్పించి తీసుకెళ్ళి తనతో పెట్టుకుని హాయిగా చూసుకోవాలి అనుకున్నాడు మనసులో బలంగా కళ్ళు తుడుచుకుంటూ.

మరునాడు రాధ దేవిక గదిలో కెళ్ళి సూట్ కేసు తీసి బట్టలన్నీ సర్దుతుంటే గౌతమ్ ఆశ్చర్యంగా చూస్తూ తన కళ్ళను తనే నమ్మలేక పోతున్నాడు. అలా ఎలా అని. ఉత్తరం చదివి డబ్బు ఆశ పుట్టిందా అనుకుంటే ఆ ఉత్తరం తన జేబులోనే ఉంది
మళ్ళీ అలా ఎలా అని ఆలోచన లో పడ్డాడు కానీ అడగడానికి మనసొప్పుకోలేదు.
అన్నీ సర్దుకుని బరువైన మనసుతో కొడుకూ కోడలు తో బయల్దేరింది దేవిక.

సంతోషంతో తన తల్లి తో కలిసి మెలసి ప్రేమగా తల్లీ కూతుళ్ళలా ఉన్న రాధ వంకే చూస్తూ "నిజంగా నీవు చాలా అందంగా ఉన్నావు రాధా" అన్నాడు. " గౌతమ్ ఒక రోజు.

"అదేమిటి కొత్తగా చెబుతున్నారు" అంది రాధ ఆశ్చర్యంగా.

"ఇన్నాళ్ళూ నీ బాహ్య సౌందర్యమే నాకు తెలుసు. ఇప్పుడు నీ అంతః సౌందర్యాన్ని నేను మనసారా ఆస్వాదిస్తున్నాను అన్నాడు ప్రేమగా.

మీతో ఎన్నాళ్ళు గానో ఒక విషయం చెప్పాలను కుంటున్నాను. "నిజంగా అత్తయ్య మా అమ్మ కన్నా ఎక్కువే. ఎందుకంటే మనం మీ నాన్న గారి రిటైర్ మెంట్ కు వెళ్ళి ఇంటికి తిరిగొచ్చాక మన రోహిత్ నాకు "తమ్ముళ్ళు చెల్లెళ్ళు ఎలాగూ లేరు, తాతయ్య నానమ్మ నన్నా ఇవ్వరా ఆడుకోవటానికి ఇవ్వరా అని అన్నాడు, అక్కడ ఊళ్లో నాతో చాలా బాగా ఆడుకున్నారు, బోలెడన్ని కథలు చెప్పారు అవన్నీ మీకు రావు కదా అన్నాడు బాధగా. నాకు అక్కడ ఉన్న వారం రోజులు అత్తయ్య లో అమ్మ కనబడింది. వాళ్ళను తెచ్చుకుందామని నేనే మీకు చెబుదామని అనుకునేంతలో ఈ ఘోరం జరిగిపోయింది. వాళ్ళను తప్పు గా అర్థం చేసుకుని మీతో గొడవ పడినందుకు నన్ను క్షమించండి అంది" ఏడుస్తూ. " దేవుని దయ వలన అంతా శుభమే జరిగింది మన జీవితాలలో వెన్నెల విరిసిందని మనసారా ఆ దేవుని చేతులెత్తి దండం పెట్టుకున్నాడు

American Telugu Association
Passion For Our Culture, Compassion For Our People
అమెరికా తెలుగు సంఘం

# మేలుకో మిత్రమా

## కోట మహాలక్ష్మి

ఏమిటి ఈ రాత! ఎక్కడికి పోతుంది యువత!
పైసలు కర్చుబెట్టి కొన్నారో పైలోకాని పోతారు.
డబ్బులతో జబ్బులు తెచ్చుకొనుట ఏలా?
ధూమపానం కాదది పర లోకానికి ప్రయాణం.

విషపు కోరలు చాచి ఎదురుచూస్తుంది నీ కొరకే,
అమ్మా,నాన్న కన్న బంగారు కలలు బూడిద పాలు
అగును దానిని చేరితే.
పొగ కాదది, విషము చిమ్మే నాగు పాము పడగ
ధూమపానానికి అయ్యేవో మరుగుడు
యమపాశమే నీకు విరుగుడు.

కడదాకా తోడుండే కన్న వారిని కాదని,
కట్లపాముని కౌగిలించుకుంటావు ఎందుకు?
సిగరెట్ పెట్టే కాదది నిను కాటికి పంపే కట్టే.
ఇకనైనా మేలుకో నీ చావును నీవే ఆపుకో!

దాని నుండి వచ్చు పొగ,నీ కడుపులో రేపుతుంది
సెగ.
రెండు నిముషాలు ఉండు ఊహాలోకాన్ని వదిలితే,
నీ జీవితం అంతా అవుతుంది ఆనందదాయకం.
ధూమపానం కాదది యముని పాశం, దాన్ని చేరితే
నీకు ఉండదు మరో శకం.

మబ్బులు దాటి చంద్ర మండలానికి ఏగుతున్నావు,
మరి ఈ పొగ మబ్బు దాటి ముందుకు కదలలేవా!
భోగం అనుకుంటివి ఆ పొగను,
అదే నీ గొంతును పాడుచేసే విషాద రాగం.

ఇప్పటికైనా మేలుకో మిత్రమా!
రాకాసి కోరలను చీల్చి బయటకు రా,రాబందులకు
దారి ఈయక.
నీ జాతిని నువ్వు కాపాడు జాతి పిత దారిలో నడిచి,
ధూమపానాన్ని విడిచి,దూరం అయిన వారిని చేరు.

★★ప్రాణ భయాన్ని విడిచి ప్రపంచాన్ని
జయించు★★

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

www.TFASNJ.org

In Association with NATS
presents

## ప్రత్యేక సాహితీ కార్యక్రమం

# తెలుగు శతక సాహితీ వైభవం



## శ్రీ జొన్నవిత్తుల రామ లింగేశ్వర రావు

ప్రముఖ తెలుగు కవి,
సినీ గేయ రచయిత

**June 3, 2022 (Friday) - 6.30pm to 8.30pm**

**1553 State Route 27, Suite #1600, Somerset, NJ 08873**

**(Light Dinner will be served)**

*For additional details please contact* **TFAS Board of Trustees**


| | | |
|---|---|---|
| **Madhu Rachakulla**<br>201 312 1305 | **Anuradha Dasari**<br>908 907 1502 | **Ravi Krishna Annadanam**<br>917 355 5503 |
| **Srinivas Cheruvu**<br>732 447 6686 | **Bindu Yalamanchili**<br>908 240 3167 | **Sudha Devulapalli**<br>732 331 9313 |
| **Jyothi Kamarasu**<br>609 578 8606 | **Sreedevi Pulipaka**<br>610 401 5458 | **Naga Mahendar Velishala**<br>732 429 6025 |

Supported by

# న్యూజెర్సీ లో ఘనం గా జరిగిన శ్రీ జొన్నవిత్తుల వారి సాహితి సమావేశం

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం సోమర్ సెట్  నగరం లో న్యూజెర్సీ తెలుగు కళా సమితి మరియు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్ ) సంయుక్తంగా జూన్ 3 వ తేదీన  ప్రత్యేక సాహితీ సమావేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా,సాహిత్య రంగాలలో విశిష్ట కృషి చేసిన శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారు ముఖ్య అతిధి గా విచ్చేసిన ఈ తెలుగు సాహితీ సమావేశానికి  దాదాపుగా 100 మందికి పైగా సాహితీ ప్రియులు 3 గంటల పాటు ఆసక్తితో, ఉత్సాహంగా కదలకుండా కూర్చుని సభని జయప్రదం చేశారు.

కార్యక్రమంలో ముందుగా కల్చరల్  కార్యదర్శి  శ్రీమతి బిందు యలమంచిలి ఈ సదస్సు కు  విచ్చేసిన వారిని  సాదరంగా ఆహ్వానించారు. తరువాత చిరంజీవి  శ్రీహన్ గరిమెళ్ళ  వినాయక  శ్లోకాన్ని  శ్రావ్యంగా ఆలపించారు. కమ్యూనిటీ  కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి పులిపాక, ప్రముఖ సినీ గేయరచయిత, తెలుగు వేదకవి, శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారికి స్వాగతం పలికి వారిని ఉపన్యసించవలసినదిగా కోరారు.

శతక సాహిత్యంలో ఆయనదైన ప్రత్యేక ముద్ర వేసిన శ్రీ జొన్నవిత్తుల గారు ఈ  కార్యక్రమంలో మాట్లాడుతూ తాను రాసిన శతకాలను గురించి ప్రస్తావించారు.

"చిన్నతనం నుంచి నాకు సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువగా ఉండేది. అందువలన పద్యాలు .. పాటలు రాస్తూ వుండేవాడిని. ఇప్పటికి 24వ శతకాలు రాసాను . 'దివిసీమ'లో మా అమ్మ పుట్టిల్లు వుంది. ఆ అనుబంధంతో











'దివిసీమ శతకం'ను రాసి ఆకాశానికి అంకితం ఇచ్చాను. 'కోనసీమ శతకం' రాసి వాయుదేవుడికి అంకితం ఇచ్చాను. 'ఉత్తరాంధ్ర శతకం' సముద్రుడికి అంకితం ఇచ్చాను. ఇక 'యజ్ఞేశ్వర శతకం'ను అగ్నిదేవుడికి అంకితం చేశాను. నేను విజయవాడలో పుట్టాను కాబట్టి 'విజయవాడ శతకం' రాసాను .. అది భూదేవికి అంకితం చేశాను'' అని చెప్పుకొచ్చారు. మనుషులే కాదు, ఒక మంచి పుస్తకం, లేదా ఒక పద్యం, ఒక పాట ఎదురుకావడం కూడా మానవ జీవితంలో ఒక పెద్ద సంఘటనే అని తెలియ చేసారు. ఇంతమంది తెలుగు భాషాభిమానులు ఈ సాహితీ సమావేశం ఏర్పాటు చేయటం ఒక గొప్ప అనుభూతి అని అన్నారు. తాను రచించిన కోనసీమ శతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, తెలుగు భాషా శతకం, తెలుగమ్మ శతకం, బతుకమ్మ శతకం, సింగరేణి శతకం, రామప్ప శతకం, రాయలసీమ శతకం, ఉత్తరాంధ్ర శతకం, విజయవాడ శతకం, నైమిశ శతకం ఇలా అనేక శతకాలు లోని పద్యాలను శ్రీ జొన్నవిత్తుల ఎన్నో పద్యాలను శ్రావ్యంగా పాడి వినిపించడంతో సభా ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది.

తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ మధు రాచకుళ్ళ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యనే కొత్తగా బాధ్యతలను తీసుకొన్న తమ కార్యవర్గం తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకై ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని తెలియ చేసారు. తరువాత కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం తెలుగు కళా సమితి నూతన కార్యవర్గాన్ని సభికులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాట్స్ ప్రతినిధులు , శ్రీ శ్యాం నాళం, శ్రీ శ్రీహరి మందాటి శ్రీ వంశీకృష్ణ వెనిగళ్ల, శ్రీ చంద్ర శేఖర్ కొణిదెల, శ్రీ శేషగిరి కంభంపాటి, శ్రీ రమేష్ బేతంపూడి, శ్రీమతి పద్మజ నన్నపనేని, తానా నుండి విచ్చేసిన శ్రీ శ్రీనివాస్ ఓరుగంటి, శ్రీ వంశీ వాసిరెడ్డి, శ్రీ శ్రీనాథ్ కోనంకి చౌదరి తదితరులు శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారికి స్వాగతం




పలుకుతూ, భావ సారూప్యం ఉన్న, తెలుగు కళా సమితితో కలిసి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తెలుగు కళా సమితికి కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులందరికి అభినందనలు తెలియజేశారు. శ్రీ జొన్నవిత్తుల గారిని నాట్స్ ప్రతినిధులు మరియు న్యూజెర్సీ తెలుగు కళా సమితి కార్యవర్గ బృందం శాలువా, జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. నూజెర్సీలో కళాంజలి నృత్య శిక్షణా శాల స్థాపించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా శ్రీ జొన్నవిత్తుల వారు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి, కోశాధికారి శ్రీ శ్రీనివాస్ చెరువు మరియు మెంబర్ షిప్ కార్యదర్శి శ్రీమతి జ్యోతి కామరసు గారులు తెలుగు కళా సమితి యువజన కార్యదర్శి శ్రీమతి సుధా దేవులపల్లి గారిని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్ట పడిన వాలంటీర్స్ రవి శంకర్ అప్పన, శ్రీని తోడుపునూరి, మోహన్ ములే, శ్రీ సత్య నేమాన తదితర వారందరికీ, ఈ కార్య క్రమానికి ప్రాంగణం సమకూర్చిన గారికి శ్రీమతి ఇందిరా రెడ్డి గారికి, శ్రీ రాజారావు బండారు గారికి, ఆర్ధిక వనరులు సమకూర్చిన శ్రీ రామ్ కొల్లూరి గారికి, రవి కృష్ణ అన్నదానం గారికి , సుధాకర్ ఉప్పల గారికి, శరత్ వేట గారికి , శ్రీమతి ధనలక్ష్మి రాచకుళ్ళ గారికి, తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేశారు. సభకు విచ్చేసిన తెలుగు కళా సమితి పూర్వాధ్యక్షులైన శ్రీమతి జనని కృష్ణ, శ్రీ ఆనంద్ పాలూరి, శ్రీ సుధాకర్ ఉప్పల మరియు శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి పాల్గొని, తెలుగు కళా సమితి కార్యవర్గం పరస్పర సహకారంతో కలిసి పని చేస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు ఈ సదస్సు ముగిసిన తరువాత తెలుగు కళా సమితి కార్యవర్గం వారు స్వయంగా ఇంట్లో తాము వండిన వంటకాలతో అందరకు ఆహార ఏర్పాట్లు చేసారు.

North America Telugu Society
NATS
ఉత్తర అమెరికా తెలుగు సంఘం

# చిన్నారి స్నేహం

భాగవతుల మానస

మహాభారతం లో మూడురకాలైన స్నేహాలు చెప్పబడ్డాయి.

విఫల స్నేహం, సఫలస్నేహం, సుఫల స్నేహం

ద్రుపదరాజు, ద్రోణాచార్యులది విఫలస్నేహం

దుర్యోధనుడు, కర్ణులది సఫలస్నేహం

శ్రీ కృష్ణ, కుచేలురది సుఫలస్నేహం..

సఫల, సుఫల, రెండూ కల గలిపిన చక్కటి స్నేహం వనజ, రేఖలది.

వనజ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతోంది. కానీ వనజ క్లాసులో ఎప్పుడూ నీరసంగా ఉంటుంది. చదువులో కూడా వెనుకబడే ఉంటుంది. వనజవాళ్ళ అమ్మ మార్కెట్ లో కూరలమ్మే వ్యాపారం. నాన్న తాపీ మేస్త్రి. ఈ కారణం వల్ల పౌష్టికాహారలోపం, రక్తక్షీణత వల్ల వనజ నీరసం తో సరిగా చదవలేక పోతోంది.

తోటి పిల్లలలోకూడా కలవలేక పోతోంది. క్లాస్ లో వెనుకబడ్డ వనజను స్నేహితులు చిన్నచూపు చూసేవారు, గేలిచేసే వారు.

కొత్తసంవత్సరం లో స్కూల్ మారి కొత్తగా ఆస్కూలు కి వచ్చిన రేఖ ఇదంతా గమనించింది. వనజతో స్నేహం చేసింది. "వనజా! నువ్వూ నేనూ గుడ్ ఫ్రెండ్స్! ఓకే! " అంటూ.... పైగా

వనజకు ఎంత చదివినా గుర్తుండక పోవటం చదవాలనే ఆసక్తి ని చంపేసిందని రేఖ గ్రహించింది. రేఖ తెలివిగలది. రోజూ సాయంత్రం స్కూల్ అయిపోగానే వనజను తన ఇంటికి పిలిచి, కూర్చోబెట్టి తను వినేటట్లుగా, బిగ్గరగా, స్కూల్ లోని పాఠాలన్నీ చదువుతూ ఉండేది. పైగా..

"వనజా! నువ్వు చదవకు, పుస్తకం వద్దు ఏకాగ్రత తో కూర్చో! నేనే చదువుతాను. విను అంతే!" అని చెప్పింది.

వనజ అంతే చేసింది. రోజూ ఇలాగే ...రేఖ చదువుతుంటే వనజ వినడమే! పైగా రోజూ సాయంత్రం తనతో పాటు పాలు, తనేం తింటే అవీ వనజకు కూడా తినిపించేది.

"భ్రమర కీటక న్యాయం" లాగా వినీ వినీ వనజ విన్నవి విన్నట్లుగా, మళ్ళీ వప్పగించటం మొదలుపెట్టింది. అన్ని సబ్జెక్ట్స్ అంతే. వినటం, పైకి అనేయటం, అనేవన్నీ పుస్తకంలో రాసేయటం ...ఇలాజరుగుతోంది. ఈ ప్రక్రియ చూసి రేఖ వాళ్ళ ఇంట్లో వాళ్ళు
కూడా ప్రోత్సాహం అందించారు. అలా ప్రోత్సాహం అందించే తల్లీదండ్రులు ఉండటం రేఖకి వరమే.

కొన్నాళ్ళకు వనజ క్లాస్ లో ప్రథమస్థానం సాధించింది. ఈ ప్రక్రియ వల్ల పదవతరగతి రేఖతో పాటు వనజ, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలయింది. ఐతే తనతో పాటుగా ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణులయిందనీ, తనకీ నాకూ ఒకే స్థాయా?! అని రేఖ ఈర్ష్య పడలేదు సరికదా! ఇంకా ఆనందపడింది.

తనలాగే వనజకూడా మంచి స్థాయిలో మార్కులు వచ్చినందుకు. ఇంకా అభివృద్ధి చెందుతున్నందుకు.

ఈ ప్రక్రియకు కారణమైన రేఖనూ ఎంతో ప్రశంసించారు అందరూ. మంచి స్నేహితురాలిని పొందిన వనజది ఎంత అదృష్టమో కదా!

విఫల స్నేహం విహితమౌ సఫల స్నేహం ఫలవంతమౌ సుఫల స్నేహం సుసంపన్నమౌ



# అంతర్నేత్రం

రాంభక్త పద్మావతి

ఎడారివీధుల్లోని అస్పష్టదారుల్లో
గమ్యం ఎరుగక సాగిపోతున్నప్పుడు
చిటికెనవేలు పట్టుకుని
తీరానికి చేరువ చేసే
ఒయాసిస్సుపలకరింపువు నువ్వు

వేదనవరద ముంచెత్తి
అగాధపు అంచుల్లోకి విసిరేసినపుడు
చేతులు చాచి
లాలనగా ఎత్తుకున్న
వెన్నెలఓదార్పువు నువ్వు

ఆనందాలహరివిల్లుపై
పురి విప్పి ఆడుతూ
నింగీ నేల కానరాక
గర్వాతిశయంతో తలెగరేసినపుడు
అణకువపారపు ఔన్నత్యాన్ని
పాలనతో వల్లెవేయించిన
రవికిరణాలవెచ్చదనం నువ్వు

బ్రతుకుమలుపులలోని
చీకట్లలో తప్పిపోయినపుడల్లా
వెలుగుబాట వైపు అడుగులేయించే
దీపస్తంభపు కాంతివి నువ్వు

నా చూపులకు పట్టుబడని
మరో ప్రపంచాన్ని
నిత్యం ప్రేమగా పరిచయం చేసే
నా మూడో కన్నువి నువ్వు

నాలోనే దాగిన
నా అంతర్నేత్రానివి కాక
ఇంకెవరు నువ్వు



SIDDHENDRA KUCHIPUDI ART ACADEMY
FOUNDER AND ARTISTIC DIRECTOR: SWATHI ATLURI-GUNDAPUNEEDI
PHONE: 732-429-2948
EMAIL: SIDDHENDRAKUCHIPUDI@GMAIL.COM
WWW.SIDDHENDRAKUCHIPUDIARTACADEMY.COM
HTTPS://WWW.FACEBOOK.COM/SIDDHENDRAKUCHIPUDI

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

New Jersey

*Presents*

## Padma Vibhushan
## Dr. Mangalampalli BalamuraliKrishna Gari
# Birthday Celebrations



**On His Birthday**

**Date:** July 6th, 2022
(Wednesday)

**Time:** 8:30 pm EST



**Chief Guest:**
GAANA VIDYA PRAVEENA
**GARIKIPATI VENKATA PRABHAKAR GARU**
(Carnatic Classical Maestro)

DIGITALAYA • +91-9246578478

**Join Zoom Meeting**
Meeting ID: 819 1493 4540 • Passcode: 037014

**For additional information:**

Madhu Rachakulla: (201) 312 1305
Srinivas Cheruvu: (732) 447 6686
Jyothi Kamarasu: (609) 578 8606
Anu Dasari: (908) 907 1502
Bindu Yalamanchili: (908) 240 3167
Sreedevi Pulipaka: (610) 401 5458
Ravi Annadanam: (917) 355 5503
Sudha Devulapalli: (732) 331 9313
Naga Mahendar Velishala: (732) 429 6025

# మగువేగా మగవాడికి మధుర భావన

## యలమర్తి అనూరాధ

ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి. పాట మధురంగా వినిపిస్తోంది.

ప్రొద్దున్నే ఆ పాత పాటల గోల ఏమిటి? ఎప్పుడు చూసినా అవే పాటలు. వినటానికి బోరు కొట్టటం లేదా? మంచం మీద నుంచే విసుక్కుంటున్నాడు 'మధుకర్'.

"లేచారా. ఇంకా లేవలేదు కదా అని పెట్టుకున్నా" అంది అర్పిత.

వెంటనే సెల్ లో పాటలను ఆపేసింది.

గత ముప్ఫై సంవత్సరాల నుంచీ ఇవే పాటలు వింటోంది. అయినా విసుగు అనిపించదు. మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తాయి. పాత పాటల్లో ఉన్న గొప్పతనం అదే. ఇప్పటి పాటలన్నీ గోల గోలే. ఎక్కడో కొన్ని పాటలు మాత్రం గుర్తు పెట్టుకొని ఆనందించేలా. అందుకే తను పాత వాటి వైపే మొగ్గు చూపుతుంది. అవి వింటూ పని చేసుకుంటుంటే అసలు చేస్తున్నట్లే ఉండదు. ఆ అదృష్టం ఈయన బయటకు వెళ్ళినప్పుడే దక్కుతుంది, ప్చ్. అనుకుంది మనసులోనే అర్పిత.

నిజంగానే వివాహమయ్యాక తన జీవితం అతనికి అర్పితమైపోయింది. తనలోని భావాలూ, కోరికలు కూడా మరుగున పడిపోయాయి. అతనికి అనుగుణంగా నడుచుకోవటంతోనే జీవితం గడిచిపోతోంది. లేదంటే రోజూ రాద్ధాంతమేగా.

బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ తొమ్మిది గంటలకు లేచాడు 'మధుకర్'. లేవటం, తయారు అవటం, ఆఫీసు కెళ్ళిపోవటం, మధ్య మధ్యలో తనకు అక్షింతలు వెయ్యటం. ఇది రోజూ మామూలే!

పిల్లల బాధ్యత, ఇంటి, వంట బాధ్యత అంతా ఇన్ని ఏండ్ల నుంచీ తన భుజ స్కంధాల మీదే నడుస్తోంది. అయినా ఏం చేస్తున్నావ్ అన్నట్లే ఉంటుంది అతని ప్రవర్తన.

మధ్య తరగతి కుటుంబం నుంచీ వచ్చింది. ఇంటర్ తో చదువు ఆపేసింది. పెళ్ళి చేసి పంపేశారు. ఇక తమ బాధ్యత అయిపోయింది అని చేతులు కడిగేసుకున్నట్లుంటుంది అటు వైపు వ్యవహారం. అందుకే ఎన్ని అన్నా మారు మాట్లాడదు.

తను ఊరుకున్నా అంతరంగం ఊరుకోదుగా. ఎందుకలా మౌనం వహిస్తావు అని అంటూనే ఉంటుంది.

"ఎదురింటావిడ చూడు అప్పడాలు అమ్మి వాళ్ళాయనకు సాయం చేస్తోంది. ప్రక్కింటావిడ చీరలు అమ్ముతుంది. ఆడవాళ్ళు ఎవరూ ఖాళీగా కూర్చోవటం లేదు. ఏదో ఒకటి చేసి సంపాదిస్తూనే ఉన్నారు." అంటుంటాడు.

అందులో శ్లేష., నువ్వు మాత్రమే ఏమీ సంపాదించటం లేదని స్పష్టంగా కనిపిస్తూ వినిస్తూనే ఉంటుంది.

ఈ మధ్య ఆడవాళ్ళు తాము చేసే పనికి వెల కడితే ఎన్ని వేలు ఇవ్వాలో లెక్కలు వేసి మరీ చూపిస్తున్నారు.

అలా తనూ చెప్పాలా? ఇంటి పనులు చెయ్యటానికి పని వాళ్ళను పెట్టుకుంటుంటే ఆయన సంపాదనలో సగం కరిగిపోతుంది. అదంతా తనే చేస్తోంది. అయినా కొంచెం కూడా విలువ లేదు. అదే తన బాధ. ఇదే పని వేరే వాళ్ళకు చేస్తే డబ్బూ వస్తుంది. రవ్వంత అన్నమూ దొరుకుతుంది.

కాకపోతే అలా చెయ్యలేదు. పిల్లల్ని వదులుకోలేదు. పెద్దయ్యాక వాళ్ళు ఆలోచించకుండా తమను విడిచి పెట్టేస్తారని తెలిసినా, గుట్టుగా సంసారం లాక్కొస్తున్నానన్న తృప్తి తప్ప మరేమీ తనకు మిగలదని తెలిసినా.

ఏదైనా అంటే రాద్ధాంతమే తప్ప ఫలితం ఉండదు. నిన్ను గాక ఎవరిని అంటాను? ఎవరినైనా అంటే పడతారా? ఏదో సరదాగా అంటాను. పట్టించుకోకు అనే తీయటి పూత పూస్తాడు తెలివిగా. అప్పుడు తనే తెలివి తక్కువదానిలా కనిపిస్తుంది.

జీవితంలో పొందలేని ఆ ఆనందాన్ని పాటల్లో చూసుకుంటుంది. "మగువేగా మగవాడికి మధుర భావన..". అది అసలు తన జీవితంలో జరుగుతుందా? అది తనకు దక్కుతుందా?

సగం జీవితం గడిచి పోయింది.

ఇంకెన్నాళ్ళో ఈ సర్దుబాటు జీవనం?

ఒకళ్ళకొకళ్ళుగా.. ఒకరి మీద ఒకరు గౌరవాన్ని పెంచుకుంటూ ఇచ్చుకుంటూ సరదాగా ఉండే జీవితం తన కల. భార్యాభర్తలంటే అలా స్నేహంగా ప్రేమగా ఉండాలనేది తన ఆశ. అది ఎక్కడో ఏ ఒక్కరికో దక్కుతుంది.

ఆ ఒక్కరిలో తను మాత్రం ఎప్పటికీ ఉండదేమో?

★ ★ ★

"అర్పితా డార్లింగ్! కాఫీ తీసుకోవోయ్"

భర్త మధుకర్ ప్రేమగా అంటూ తన ముందు నిలుచున్నాడు.

"కలా? నిజమా?" అంటూ కళ్ళు నులుముకుని చూసింది.

నిజంగా ఎదురుగానే ఉన్నాడు. అయినా సంశయం పీకుతుంటే తనను తను గిల్లుకుని చూసుకుంది గట్టిగా.

"అబ్బా!" అని అరిచింది.

ఆ గిల్లుకునేది అంత గట్టిగా గిల్లుకోవాలా నిన్ను నువ్వు అంటూ మనసు తిడుతున్నా ఆనందంగానే ఉంది.

"మీరు కాఫీ పెట్టారా?" ఆశ్చర్యంగా అతని చేతిలో కప్పును అందుకుంటూ అడిగింది.

"అవును అర్పితా! రోజూ నువ్వు చేసే పని నేను చేస్తే ఎలా ఉంటుందా అని చేసాను. అంతే. అదీ గాక ఎప్పుడూ ప్రొద్దున్నే లేచే నువ్వు లేవలేదు. బాగోలేదోమోనని నేను పెట్టా"

"మీకు కాఫీ పెట్టడం కూడా వచ్చా?"

"ఆ! కొన్నాళ్ళు బ్రహ్మచారి గా హాస్టల్ లో ఉన్నానుగా. అప్పుడు పెట్టుకునే వాళ్ళం. నా ఉప్మా అంటే కూడా నా స్నేహితులు ప్రాణం పెట్టేవారు. ఈ రోజు దాని రుచి కూడా నీకు చూపిస్తా."

అంటే ఈ రోజు తనకు తిట్లు తినటం తప్పిందన్న మాట.

"అలాగేనండీ"

"అదేంటోయ్ ఆ పిలుపు. చక్కగా 'మధూ' అని పిలువు".

అయినా సిగ్గు పడింది అర్పిత అలా పిలవటానికి.

మధు.. మధులో ఆ మధువు ఒలకాలని ఎన్ని సార్లు అనుకుందో.

ఇన్నాళ్ళకు తన కోరిక తీరింది.

"తొందరగా వెళ్ళి స్నానం చేసి వచ్చేయ్. ఈ లోపు నేను నీకు వేడి వేడి ఉప్మా తయారు చేసేస్తాను. ఇద్దరం కలిసి కబుర్లు చెప్పుకుంటూ తిందాం" అన్నాడు హడావిడిగా వంటింట్లోకి వెళుతూ.

ఈయనకి అసలు ఏవేవి ఎక్కడ ఉన్నాయో తెలిస్తే కదా!

కావలసినవి తీసి గట్టు మీద పెట్టింది.

"నేను వెతుక్కోగలను లేవోయ్. నువ్వెందుకు శ్రమ పడతావు. వెళ్ళు. వెళ్ళి నీ పని చూసుకో" అన్నాడు గిన్నె పొయ్యి మీద పెట్టి నూనె వేస్తూ.

"అలాగే" అని నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

ఈ మూడ్ ఎంత సేపు ఉంటుందో అని మనసులో ప్రశ్న పదే పదే కవ్విస్తున్నా!

ఉప్మా వాసనలు కమ్మగా చుట్టేస్తున్నాయ్ తన చీర కట్టులా అనుకుంది.

తన మాటలకు తనకే నవ్వు వచ్చింది.

తయారయి వచ్చేటప్పటికి ప్లేట్లు, స్పూన్ లు కూడా సర్దేశాడు.

"అరూ! నీదే ఆలస్యం. రా! రా!"

అరూ.. అబ్బ.. ఎంత కమ్మగా ఉంది ఆ పిలుపు.

ఈ నిమిషాన నా ప్రాణం పోయినా బాధ లేదనిపిస్తోంది అనుకుంది అర్పిత.

అప్పుడే పెళ్ళైన కొత్త జంటలా కబుర్లాడుకుంటూ ఉప్మా ను తిన్నారు.

నిజంగా ఉప్మా చాలా బాగుంది. దాని కంటే తనకు చేసి పెట్టడం మరింత బాగుంది.

అలా ఆ రోజంతా అద్భుతాలు జరుగుతూనే ఉన్నాయి.

"ఏరా! మీ అమ్మ లేవదా ఏమిటి? పనులన్నీ ఆగిపోయాయి. కలలు కంటున్నాదేమో. వెళ్ళి లేపు" అన్న భర్త అరుపులకు ఉలిక్కిపడి లేచింది అర్పిత.

అంటే ఇదంతా తన కలా? నిజమే. ఇలాంటి అదృష్టం ఈ జన్మకు ఊహించటం కూడా వ్యర్థమే.

"ఆలోచించి చూడు. అనుకుంటే జరగదని ఏమీ ఉండదు" అంతరంగం అంటున్నా పట్టించుకోకుండా గబగబా లేచి జుట్టు సవరించుకుని దుప్పటి మడత పెట్టి దానితో పాటు తన అందమైన ఆలోచనలను కూడా దాచేసి వంటింట్లో దూరింది ఎప్పటి అర్పితలానే!

★ ★ ★

తర్వాత జీవితంలో అలాంటి ఆలోచనలు కూడా రానివ్వలేదు. కలలో కూడా తృప్తి పడటం మానేసింది.

కొన్ని సంవత్సరాలు అలా గిర్రున తిరిగిపోయాయి. మనిషి ఆనందించినా. ఆనందించక పోయినా కాలానికి సంబంధం ఉండదు. దాని పని అది చేసుకుపోవటమే.

కొడుకు జీవన్ పెళ్ళి 'సంకల్ప' తో జరిగింది. కోడలిగా ఆమె ఇంట్లో అడుగుపెట్టింది.

అత్తగారిగా ఇక తన జాతకమేమిటో? వీళ్ళకు ఇంకొకరు తోడయినట్లా?

మనసు ప్రశ్నకు తన దగ్గర సమాధానం లేదు ఇప్పుడు.

కానీ కొన్నాళ్ళలోనే ఆ ఇంటి వాతావరణం అంతా మారిపోయింది.

మామ మధుకర్ ని కూడా ఒక ఆట ఆడించింది సంకల్ప.

గృహ హింస చట్టం ఉన్న ఈ రోజులలో కూడా అత్తమ్మను మీరు ఇలా చూస్తారా? అని నిలదీసింది. మంచిగా ఉన్నారా సరే. లేదంటే నేనే పోలీస్ స్టేషన్ కి వెళ్ళి రిపోర్ట్ ఇచ్చేస్తాను అని బెదర గొట్టింది.

"అయినా అత్తమ్మా! ఇన్నేళ్ళు ఈయన్ని ఎలా భరించారు? ఆడవాళ్ళకు మాత్రం వ్యక్తిత్వం ఉండక్కర్లేదా? నేను మీకు తోడుగా ఉంటాను. గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకుంటే సరే. లేదంటే నా స్నేహితురాలు లాయర్. దాన్ని రంగంలోకి దింపేస్తాను."అంది మధుకర్ వినేట్లు.

అంతే! మధుకర్ లో అహంకారం అంతా కొండ మీద కోతి దిగి వచ్చినట్లు దిగిపోయింది. ఏడు ఏండ్ల జైలు శిక్ష పెద్ద భూతం లా అతని కళ్ళ ముందు కదలాడింది.

కుక్కిన పేనులా నడుచుకోవటం మొదలు పెట్టాడు.

ఆడవాళ్ళ రాజ్యం తయారయింది అని మనసులోనే గొణుక్కునేవాడు.

పెదవి దాటితే కోడలు పిల్ల ఎక్కడ తన మాటను నిజం చేస్తుందో అనే భయంతో.

"ఇలా భయపడితే చాలదు. అత్తమ్మని ప్రేమగా చూడండి. ప్రేమగా మాట్లాడండి" అని మరో బాంబు పేల్చింది.

దానితో గురుడు దారిలోకి రాక తప్పలేదు. ముందు నటనగా ప్రారంభమైన అతని ప్రేమ నెమ్మదిగా నిజంలోకి మారింది.

ఏదో కోడలు బెదిరిస్తే మాట్లాడితే అది మనసుకు ఆనందాన్ని ఇవ్వదుగా అనుకునే అర్పిత ఆలోచనకు సమాధానం దొరికింది.

నిజమైన సంతోషాన్ని ఆమె అందుకుంటోంది ఇప్పుడు.

★ ★ ★

"సంకల్పా! నీకు నా అభినందనలు. చిన్నపాటి నుంచీ నేను మా నాన్నను చూస్తూ కూడా మార్చలేక పోయాను. నువ్వు దాన్ని నాలుగు నెలలలో సాధించేసావు"

"మన ఒక్క ఇంట్లోనే కాదు జీవన్. ఏ ఇంట్లో అయినా పుట్టింటి నుంచీ అన్నీ వదులుకుని వచ్చిన స్త్రీ కి ఈ గౌరవం దక్కాల్సిందే. అసలు స్త్రీ లేని జీవితాన్ని ఒక్కసారి ఊహించుకోమను మగవాళ్ళని. ఎంత నిస్సారంగా ఉంటుందో. స్త్రీ ఒక ప్రేయసిగా, తల్లిగా, సోదరిగా, స్నేహితురాలిగా, బిడ్డగా ఎంత ఆప్యాయతను ఒలికిస్తోంది? మరి అలాంటి ఆమెను నెత్తిన పెట్టుకొని దేవతలా పూజించాలి కానీ ఇదేమిటి?"

అటూ ఇటూ కంగారుగా వెతుకుతున్న జీవన్ ని చూస్తూ "దేని కోసం వెతుకుతున్నారు నేనింత గొప్ప విషయం గురించి చర్చిస్తుంటే?" అనిఅడిగింది.

"అదేనోయ్! పువ్వుల కోసం వెతుకుతున్నా. నిన్ను పూజించటానికి"

"ఏయ్! దొంగా!" అంటూ అతని వెంట పడింది సంకల్ప. ఆ గదంతా వారి నవ్వుల గలగలలతో నిండిపోయింది.

★ ★ ★

సంకల్పం బలంగా ఉంటే ఈ ఇలలో సాధించలేనిది ఏదీ ఉండదు.

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

*Cordially invites you, your family and friends to*

# The Annual Family Picnic





**31st July, 2022 | Sunday**

**Time: 10 am to 5 pm**

**Venue : Burke's Park, Washington Road, Sayreville, New Jersey, 08859**





**Free Admission**

పసందైన తెలుగు రుచులతో...
ఆటలు, పాటలు, మరెన్నో వినోదాలు

- Games
- Raffle
- Mehendi

**Registration is Required:**
**Register at : www.tfasnj.org**



Honey Bees & Extraction

*Parody Guruswamy Show*

**Delicious Lunch**

DIGITALAYA • +91-9246578478

## For additional information:

Madhu Rachakulla: (201) 312 1305
Srinivas Cheruvu: (732) 447 6686
Jyothi Kamarasu: (609) 578 8606
Anu Dasari: (908) 907 1502
Bindu Yalamanchili: (908) 240 3167
Sreedevi Pulipaka: (610) 401 5458
Ravi Annadanam: (917) 355 5503
Sudha Devulapalli: (732) 331 9313
Naga Mahendar Velishala: (732) 429 6025

## Supporters:

Sri Dosa Place, Southern Spice, Godavari, Bawarchi Indian Cuisine, Movers.Com, New York Life, Sri Datta Peetham, Konaseema Biryani & Dosa, House of Kabob, Dosa Grill, Deccan Spice, Boomi Instant Coffee, Bhog, Biryani Junction, Samudhra Premium Restaurant & Lounge, Biryani Pot, Mirchi Indian Homestyle Cuisine, Dakshin True Taste

## Media Partners:

Mana TV HD, TV5 News, TV9, GK TV, TV Asia Telugu HD, TNI, Telugu NRI Radio, Sunrise TV, JSW TV, Jai Swaraajya TV, US 1 Television, Sakshi TV

# న్యూజెర్సీ లో ఘనం గా జరిగిన తెలుగు కళా సమితి వారి వేసవి వన భోజనాలు

న్యూజెర్సీ తెలుగు కళా సమితి వేసవి వన భోజనాలు, ఆదివారం, జులై 31వ తేదిన న్యూజెర్సీ రాష్ట్రం, సేరెవిల్ పట్టణంలోని బర్క్ పార్క్ లో చక్కని ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది పైగా ప్రవాసాంధ్రులు, యువతీ, యువకులు, మహిళలు, పెద్దలు, పిల్లలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగు కళా సమితి అధ్యక్షుడు శ్రీ రాచకుళ్ళ మధు వన భోజనాలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి స్వాగతం పలికారు.

తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ మధు రాచకుళ్ళ మాట్లాడుతూ ఈ పిక్నిక్, దైనందిన జీవితంలో ఎదురయ్యే చిరాకులు, పరాకులకు దూరంగా అందరూ కలిసి వేడుక చేసుకోవడం వల్ల ఒత్తిళ్ళు, వేదనలు తీరతాయని, సభ్యుల మధ్య స్నేహాన్ని, సమైక్యతను పెంపొందిస్తాయని, పరస్పరం ఆహార పదార్థాలు పంచుకు తినడంవల్ల భిన్న రుచులు అనుభూతికి వస్తాయని తెలియచేశారు. తెలుగు కళా సమితి కార్యవర్గం లోని సభ్యులందరూ సమిష్టి గా పని చేయటం వల్లనే ఇంతటి కార్యక్రమం నిర్వహించగలిగామని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన అంతర్జాతీయ పేరడీ రివర్స్ గేర్ గాయకుడు గురుస్వామి పాటలను రివర్స్‌లో పాడి, తనదైన శైలిలో హాస్యాన్ని, మిమిక్రీ ని మేళవించి అందర్నీ అలరించారు. అనేక సినిమా పాటలకు పేరడీ కట్టి అదే పాటని చాల రకాలుగా వినిపించారు. 'నెల్లూరి నెఱజాణా...నే కుంకుమల్లే మారిపోనా..' పాటను హరిదాసు, బుర్రకథ, ఉగ్గుకథ, తెలుగు పద్యం రూపంలో పాడి ప్రాచీన నవీన సంగీత మాధ్యమాలను వివరించి వినిపించడంతో సభా ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి పులిపాక ఈ హాస్యభరిత కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దాము గేదెల గారు ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసారు.












ప్రముఖ పిడియాట్రిషియన్ డాక్టర్ విజయ నిమ్మ, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే అద్భుతమైన సాధనం యోగా అని, దైనందిన జీవనం లో యోగ ను ఒక భాగం గా చేసుకోవలసిందిగా ప్రతి ఒక్కరి కి విజ్ఞప్తి చేశారు. తెలుగు కళా సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి తాను స్వయంగా ఒక పాట పాడి, అక్కడకు వచ్చిన చిన్నారులతో పాటలు పాడించారు. తేనెటీగల పెంపకం - జీవన విధానం మీద ఏర్పాటు చేసిన ప్రదర్శన చిన్నపిల్లలకు ప్రత్యేక ఆకర్షణ గ నిలిచింది. శ్రీ రవి కామరసు నిర్వహించిన మ్యూజిక్ తంబోల కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా పాల్గొని రక్తి కట్టించారు.

ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి లక్ష్మి పాత్రుని స్వయంగా ఉప్మా, పులిహోర, అన్నం అక్కడికక్కడే వండిపెట్టారు. శ్రీమతి చిత్ర సుంకు చేసిన భేల్ మిక్స్, శ్రీమతి బిందు యలమంచిలి తయారు చేసిన స్పెషల్ టీ , శ్రీమతి శ్రీదేవి పులిపాక చేసిన మజ్జిగ, అందరికి ఇష్టమయింది. శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి, శ్రీమతి ధనలక్ష్మి రాచకుళ్ళ, శ్రీమతి వరలక్ష్మి అన్నదానం, నాగేశ్వరి చెరువు, బసవలక్ష్మి కాటేపల్లి, జలజ గొల్ల , శ్రీమతి ఇందిరా & గోపి సముద్రాల దంపతులు తదితరులు వంట వ్యవహారాలలో సహాయం చేసారు. శ్రీ మూర్తి మంచికంటి గారు సుమారు 150 మొక్కజొన్న కండెలు గ్రిల్ మీద కాల్చి అందరికి ఇచ్చారు. శ్రీ అన్నాజీ వడ్లమాని, శ్రీ రాఘవ పొన్నలూరి, శ్రీ మల్లేష్ సింగతి , శ్రీ సుమంత్ ఆస్థాన, శ్రీ మీరయ్య ఈటిగుంట , శ్రీ ప్రభాకర్ కాటేపల్లి , శ్రీ జయ మంద , రఘు , ఆదిత్య రాచకుళ్ళ, శ్రీ మధుకర్ రెడ్డి

తదితరులు వివిధ రెస్టారెంట్లనుండి  పార్క్ వద్దకు ఆహార పదార్థాలను తరలించారు

ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి స్పాన్సర్లు మరియు వెండర్ స్టాల్స్ వ్యవహారాలను పర్యవేక్షించారు. కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి పులిపాక మరియు  కల్చరల్ కార్యదర్శి శ్రీమతి బిందు యలమంచిలి పిక్నిక్ ప్లానింగ్ చేయగా, కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం మీడియా మరియు కావలసిన వస్తువుల కొనుగోలు వ్యవహారాలను పర్యవేక్షించారు. కోశాధికారి శ్రీ శ్రీనివాస్ చెరువు ఆడియో మరియు బ్యానర్స్ వ్యవహారాలను పర్యవేక్షించారు. మెంబర్ షిప్  కార్యదర్శి  శ్రీమతి జ్యోతి కామరసు గారు, శ్రీమతి కళ్యాణి దంపతుల సహాయంతో కొత్త సభ్యుల రిజిస్ట్రేషన్లు, అడ్రస్ అప్డేట్ వ్యవహారాలను పర్యవేక్షించారు. యువజన కార్యదర్శి  శ్రీమతి సుధా దేవులపల్లి వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేక పోయినా కూడా ఫుడ్ స్పాన్సరింగ్, వాలంటీర్లు విషయాలలో ఇతోధిక సహాయం చేసారు. ఇటి కార్యదర్శి శ్రీ నాగ మహేందర్ వెలిశాల మొత్తం భోజన ఏర్పాట్లు మరియు వాలంటీర్లు విషయాలను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమానికి వివిధ తెలుగు సంఘాల  ప్రతినిధులు  శ్రీ రఘు శంకరమంచి(Sai Datta Peetham), శ్రీ శ్రీనివాస్ గనగోని (TTA), శ్రీమతి అరుణ & సూర్య గంటి దంపతులు (NATS),  శ్రీ విద్యా గారపాటి(TANA), శ్రీ శంకరరావు పోలేపల్లి(HELP Foundation), శ్రీ సుబ్బారావు సన్నిధి(Vasavi Association), శ్రీమతి ఉషా చింతా(NATA), శ్రీ కృష్ణ కొత్త(TPF), శ్రీ రాజా కసుకుర్తి (TANA), శ్రీ శ్రీనివాస్ ఓరుగంటి(TANA),  శ్రీ శ్రీధర్ చిల్లర (Mana TV), శ్రీ రవి దన్నపునేని(NJ Telangana Association), శ్రీ శ్రీనాథ్  కోనంకి (TANA), శ్రీ  సంతోష్(ATA),  శ్రీ విలాస్ జంబుల (ATA),  శ్రీ నరసింహ పెరుక(TTA), శ్రీ  విజయ భాస్కర్(TTA), శ్రీ వంశీకృష్ణ వెనిగళ్ల(NATS), శ్రీ చంద్ర కొణిదెల(NATS), శ్రీ కిరణ్









చాగర్లమూడి(TPF), శ్రీ మధు అన్నా (GSKI), శ్రీ వెంకట్ శ్రీరామ్ (Om Sai Balaji Temple), పూర్వపు తెలుగు కళా సమితి అధ్యక్షులు మరియు ప్రతినిధులు శ్రీమతి భారతి & మూర్తి భావరాజు దంపతులు, శ్రీ రాజారావు బండారు, శ్రీ హరి ఎప్పనాపల్లి, శ్రీ సత్యం శ్రీకొండ, శ్రీ దాము గేదెల, శ్రీ ఆనంద్ పాలూరి, శ్రీమతి మంజు భార్గవ& మోహన్ దంపతులు, శ్రీ సుధాకర్ ఉప్పల, శ్రీమతి దశిక శ్యామల & రావు దంపతులు, శ్రీ సత్యనారాయణ మూర్తి తమ్మినీడి, కౌంటీ కమిషనర్ స్మిత్ , శ్రీమతి శాంతి నర్రా(NJ Transit Board) తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్ట పడిన వాలంటీర్స్ కు, స్పాన్సర్లు న్యూయార్క్ లైఫ్ , శ్రీ కృష్ణ రాణి, శ్రీ సత్యం శ్రీకొండ ,శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి, శ్రీ రవి ఇల్లెందుల , Dream Decorz, సెయింట్ మార్టినస్ మెడికల్ యూనివర్సిటీ గారికి తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించిన మీడియా ప్రతినిధులు శ్రీ ఉజ్వల్ గారికి, శ్రీ విలాస్ జంబుల గారికి , శ్రీ సింహ గారికి, శ్రీ కృష్ణ గారికి, శ్రీ సుందర్ గారికి తెలుగు కళా సమితి కార్యవర్గం కృతజ్ఞతలు తెలియచేశారు.

వేసవి కాలం అయినప్పటికీ ఎత్తైన చెట్ల మధ్య, స్వచ్ఛమైన గాలిని, అచ్చమైన పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ, చిరకాల మిత్రులతో సంతోషాన్ని పంచుకుంటూ తెలుగు కళా సమితి సభ్యులు సందడి చేశారు. ఘుమఘుమలాడే తెలుగు సాంప్రదాయ విందు భోజనాలతో వన భోజన కార్యక్రమం ఆహ్లాదకరంగా కొనసాగింది. ఈ వన భోజనాలకు హాజరైన కొందరు తమ తమ ఇళ్లలో తయారు చేసుకొని వచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను ఇతరులకు కూడా పంచిపెట్టి, ఇతరుల పదార్థాలను తాము ఆస్వాదించి తినడంతో పిక్నిక్ మొత్తం రసవత్తరంగా మారింది.

# ఓ రవీ!

## దేవులపల్లి దుర్గాప్రసాద్

ఓ రవీ! నీ శక్తిన మసలే ఈ భువి!
పృథ్విపై ఎన్నెన్నో నీవిలాసాల వింతలవి!
తరులచాటున నువు దాగున్నా
విరుల నవ్వులు తెలిపేలే !
మంచు తెరల మాటున్నా
నీటిముత్యాల మెరుపులు తెలిపేలే!
విరిసీ విరియని వేకువనైనా
నీ వెచ్చని చూపుల తాకిడి తెలిపేలే!
ఆకసాన నువ్వున్నా
అలలపై నీ అల్లరి తెలిపేలే!
అందని అందలాల ఉన్నా
ఓ మిత్రమా నీ అందాల రూపం
అవని  మొత్తం నిండేలే
ఆనందాన హృది పొంగేలే!

కర్మ సాక్షివి నీవేలే
కర్తవ్య ప్రభోధన నీదేలే !
కాల గమన సారథివే
కాలే నిత్యాగ్ని హోత్రానివే!
కనులలోనా ఒదుగుతావు
కడలిపైనా వెలుగుతావు !
కొండల కోనల మెరుస్తావు
కిరణాల ఊయలలో నూగుతావు !
కొండొకచో గుండెలనూ ఊపుతావు!
ఇరుసంధ్యాసమయాల
ఇంపైన రంగులతో
ఇలను మురిపిస్తావు!
మనసుల మైమరపిస్తావు !!



# సామూహిక మారణకాండ!

## జడా సుబ్బా రావు

ముక్కు ఎగబీల్చినప్పుడల్లా
ముచ్చెమటలు పోస్తున్నాయి
ఎర్రబారుతున్న కళ్లను చూస్తుంటే
గుండె నిలువుగా దహించుకుపోతోంది
దగ్గు... తెరలు తెరలుగా దేహాన్ని కుదిపేస్తుంటే
పై ప్రాణాలు పైనే పోతున్నట్లున్నాయి
తుమ్ము... గుమ్మం దాటుతుందంటే
మృత్యువేదో ముందుకు తోస్తున్నట్లుగా ఉంది!

భయమో బాధ్యతారాహిత్యమో
వర్తమాన భారతాన్ని చూస్తున్న దేహాలకు
భవిష్యత్తుపై భరోసా కరువైంది!

కుప్పలుతెప్పలుగా శవాలు
కడచూపుకు నోచుకోలేని దహనాలు
పచ్చని చెట్లను నరికి నిర్మించుకున్న
పారిశ్రామిక సమాధుల నిండా
ఆక్సిజన్ పీల్చడానికి ఆయాసపడుతున్న జనాలు!

అయినవారిని పలకరించలేక
ఆత్మీయుల్ని కలుసుకోలేక
గొళ్ళేలు బిగించిన గదుల్లోపల
నడిచే శవాల్లా తిరుగుతున్న ప్రాణాలు!

ఇప్పుడు ప్రపంచానికి మళ్ళీ జ్వరమొచ్చింది ...
ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతోంది
ఉండుండీ ఉలిక్కిపడుతోంది!

మరణశయ్యపై పడుకుని మొరపెడుతోంది  పాలకులారా!

స్థలాలు చాలని శవాల దిబ్బలు దున్ని
మరో కాంక్రీటు కీకారణ్యాన్ని నిర్మించకండి
కొడిగడుతున్న గుండెల్లో ప్రాణవాయువులూది
సామూహిక మారణకాండకు స్వస్తి పలకండి!



తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

*Presents*

# ONLINE MUSIC WORKSHOP


zoom

By

GAANA VIDYA PRAVEENA

## GARIKIPATI VENKATA PRABHAKAR GARU

(Carnatic Classical Maestro)



In honor of Padma Vibhushan

**Dr. Mangalampalli Balamuralikrishna Garu**



## 12 online classes on Balamuralikrishna Garu's compositions

Participants get an opportunity to perform in the Concert in September 2022

**Age Group:** 8 years and above

**Registration Fee:** $125

### Classes Schedule

Dates: July 25th to September 1st, 2022

Days: Mondays & Thursdays Time: 8pm to 9pm EST

**Registration link:** tinyurl.com/tfas2022musicworkshop

DIGITALAYA • +91-9246578478

**For additional information:**

Madhu Rachakulla: (201) 312 1305
Srinivas Cheruvu: (732) 447 6686
Jyothi Kamarasu: (609) 578 8606
Anu Dasari: (908) 907 1502
Bindu Yalamanchili: (908) 240 3167
Sreedevi Pulipaka: (610) 401 5458
Ravi Annadanam: (917) 355 5503
Sudha Devulapalli: (732) 331 9313
Naga Mahendar Velishala: (732) 429 6025

**Supporters:** NEW YORK LIFE, MOVERS.Com

**Media Partners:** mana TV, TV5 NEWS, TV9, GK TV, TV ASIA TELUGU HD, TNI, TELUGU NRI RADIO, SUNRISE TV, US 1 TELEVISION, SAKSHI TV

# మగువా! లోకానికి తెలిసేనా నీ విలువా!

కోట మహాలక్ష్మి

శాంతం! శాంతం! అంటూ అప్పుడే వాకింగ్ పూర్తి చేసి వచ్చిన సదాశివం భార్యని పిలుస్తుంటే.

పూజ పూర్తి చేసుకుని చిక్కటి కాఫీ తెచ్చి భర్త చేతిలో పెట్టింది శాంతం. ఆ కాఫీ తాగుతూ అబ్బా! ఎన్ని టెన్షన్స్ వున్నా. నీ చేతి కాఫీ ఒక్కటి చాలోయి అన్నీ మరచి పోడానికి అన్నాడు సదా శివం.

బాగుంది సంబరం అంటే ఇప్పుడు పిలిచిన విషయం మరచి పోయారా! ఏంటి? అంది శాంత. అది మరచి పోయె విషయం కాదే! నా మతిని చెడగొడుతున్న విషయం.

శాంతం అలియాస్ శాంత స్వరూపిణి "ఏమైందండీ! మళ్లీ మన అబ్బాయికి ఏమైనా పెళ్లి సంబంధాలు వచ్చాయా అంది ఆశగా"

పెళ్లి సంబంధాలు వస్తె. ఎగిరి గెంతులు వేస్తాను కానీ. ఇలా ఎగిరెగిరి పడతానా ఏంటి అన్నాడు సదాశివం.

మరి అయితే విషయం ఏంటి? అంది భర్త చేతిలోని ఖాళీ కప్ అందుకుంటూ. . .

అదీ. . . వాకింగ్ పూర్తి చేసుకుని వస్తున్నానా ఆ పరంకుశం గాడు! కుశలం అడిగి, నడ్డి కిందకు35 ఏళ్లు వచ్చినా ఇంకా నీ కొడుక్కి పెళ్లి చేయావా! అని ఎద్దేవా చేస్తున్నాడు. పై పెచ్చు మీవాడి కన్నా చిన్న పిల్లలు అయిన మా అమ్మాయిలకి. పెళ్ళిళ్ళు అయి పిల్లలు కూడా పుట్టేశారు అంటూ వెటకారంగా నవ్వుతున్నాడు కూడా. అయినా, వాడికి ఏం తెలుసు. ఈ కాలంలో మగ పిల్లలకు పెళ్లి కూతుర్లు దొరకడం ఎంత కష్టమో! వాడికి కొడుకు వుండి వుంటే తెలిసి వచ్చేది.

మన కాలంలో అయితే ఆడపిల్లల సంఖ్య మగ పిల్లల సంఖ్య కన్నా ఎక్కువగా వుండేది. మరి నేడో ఆడపిల్లల సంఖ్య తక్కువగా వుంది. పెళ్లి సంబంధాలు చూద్దాం అంటే 10మంది పెళ్లి కొడుకులకు 5గురు పెళ్లి కూతుళ్ళు దొరుకుతున్నారు. ఇక మిగతా వారికి పెళ్ళిళ్ళు ఎలా అవుతాయి

అసలు ఈ ఆడపిల్లల సంఖ్య నానాటికీ తగ్గుతుంది కానీ పెరగటం లేదు అంటూ కప్ పట్టుకుని నిలబడి వున్న భార్య కళ్ళల్లో నీళ్ళు చూసి ఏమి మాట్లాడకుండా వెళ్లి వాలు కుర్చీలో కూర్చుని కళ్ళు మూసుకుని

" గుర్తుంది. శాంత! నేను మూఢనమ్మకాల పిచ్చితో నీ కడుపున పడిన పడిగుడ్డు ఆడపిల్ల! అని తెలిసి అది పుడితే మన ఇంటికి అరిష్టం అని జాతకాలు చెప్పడంతో నువ్వు వద్దు అన్నా వినకుండా నేను. నీ నుండి ఇంకా పుట్టని ఆ పసిదాన్ని దూరం చేసా.

నాలాగే చాలా మంది కారణాలు ఎన్ని వున్నా ఆడపిల్ల అని తెలియగానే దాన్ని ఈ భూమి మీదకి రాకుండా చేస్తున్నారు. అందుకేనేమో నేడు ఆడపిల్లల సంఖ్య తగ్గుతూ వచ్చింది.

అంతే కాకుండా 'ఆడ' అనే పదం చూస్తే చాలు వయసుతో సంబంధం లేకుండా వారిని శారీరకంగా. మానసికంగా చిత్ర వధ చేసి వారిని ఈ లోకంలోనే వుండకుండా చేసే కీచకులు వున్నంత కాలం కూడా ఆడపిల్లల సంఖ్య తగ్గుతూనే వుంటుంది ఏమో! అంతే కాక చిన్న పిల్లలు అని కూడా చూడకుండా వారిని విదేశాలకు అమ్మడం. పడుపు వృత్తిలోకి దింపడం వల్ల కూడా పెళ్ళిళ్ళు చేసుకోడానికి అమ్మాయిలు సంఖ్య తక్కువగా వుంది ఏమో!

'భూమాత' ఈ బాధలు చూడలేకే వారి సంఖ్యను తగ్గిస్తుంది ఏమో! మా లాంటి మగ మహారాజులు మారే వరకు నానాటికీ ఆడ పిల్లల సంఖ్య తగ్గుతుంది కానీ పెరగదు కాబోలు. దీనికి కాలమే పరిష్కారం చూపాలి అంటూ. చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకున్నాడు.

శాంత కూడా పమిట చెంగుతో కళ్ళను ఒత్తుకుని. మీరు ఆశిస్తున్న రోజు

Sponsors:
NEW YORK LIFE
Balaji Flowers Usa
GODAVARI USA | CANADA
SOUTHERN SPICE
BIRYANI JUNCTION
Srilatha Collections LLP | Website: srilathacollections.com
Media Support :
mana tv HD
TV5 NEWS
TVASIA TELUGU
TELUGU NRI RADIO
TV9
GNN
SAKSHI TV
US 1 TELEVISION
SUNRISE TV

# అనుబంధం

## నామని సుజనాదేవి

ఆయన పరిచయం నా జీవితం లో ముఖ్య మలుపుకు దారి తీస్తుందని నాకు అప్పుడు తెలియదు. ఆయన చూడగానే ప్రత్యేకంగా కనిపించడమే కాదు, ముక్కు సూటిగా మాట్లాడుతూనే ఛలోక్తులు విసరగల సమర్థుడని మాట్లాడుతుంటే తెలిసింది. ఆయన మాట్లాడే నిర్మొహమాట ధోరణి, మాటల్లో వాడే పాతకాలపు ప్రత్యేక పదాలు నన్ను బాగా ఆకర్షించాయి. వయసు యాభై అరవై మధ్యలో ఉంటుందేమో, పచ్చని పసిమి ఛాయతో గుమ్మడి పండులా ఉన్నాడు. ఆయన పేరు ప్రతాప రవి శంకర్.

ఆయన పరిచయం చిత్రంగానే జరిగింది. మామూలు చిన్న రచయిత్రిని అయిన నాకు, ప్రముఖ రచయిత అయిన ప్రతాప రవి శంకర్ గారు వస్తున్న సమావేశానికి రమ్మని స్నేహితురాలు శారద తీసుకెళ్లడం తో వెళ్లాను. అక్కడ ఆయన స్పీచ్ బాగా నచ్చి శారద పరిచయం చేసినప్పుడు ఆయనకు నేను రాసిన కథలసంపుటి ని ఇచ్చాను. తర్వాత అనుకోకుండా మా అమ్మాయి ప్రణతికి, పెళ్ళి సంబంధం కుదరడంతో ఆ హడావుడిలో పడి పోయాను.

★★★★★★★★★★★★★★★★

'వేముల భాస్కర్, ఒల్లాల తిరుపతి, 'శ్రీరాముల శ్రీనివాస్ ' పెళ్ళి పనుల్లో భాగంగా లిస్టు లో, ఒక్కో ఏరియా వారి గా రాసుకున్న పేర్లు పైకి చదువుతూ ఉన్న నేను, "ఆపు' అన్న శ్రీవారి అరుపుకు ఉలిక్కిపడ్డాను. నా నోటి నుండి ఆ పేరు రావడం ఆలస్యం ' ఈ లిస్టు లో ఆ పేరు ఎవరు పెట్టారు? ముందు వాడి పేరు కట్ చేయి! మోసగాడు, దగుల్బాజీ అని! ఇంకోసారి నా ముందు వాడి పేరు వినపడద్దు' కోపంగా పెద్ద పెద్ద అడుగులు వేస్తూ వెళ్ళిపోయారు శ్రీవారు పార్థసారథి.

ఆయన అరుపు విని లోపల నుండి బయటకు వచ్చిన ప్రణతి

'అమ్మా! ఏంటమ్మా నాన్న ఎవరి మీద కోపంగా ఉన్నారు? ఏమయ్యింది?' అంది.

'ఇంకెవరు మా తమ్ముడు నీ మేనమామ శ్రీనివాస్ గురించే!'

'అసలు మామయ్య అంటే నాన్నకు ఎందుకు కోపం? ఏదో డబ్బు విషయంలో మామయ్యకు నాన్నకు గొడవలు వచ్చాయని మాత్రమే తెలుసు. మామయ్య మంచివాడే కదా అసలేం జరిగింది?'

'ఏం చెప్పమంటావు? అంతా మన గ్రహచారం. మీ అన్నయ్య ఏ పని లేకుండా తిరుగుతున్నాడని, మామయ్య చూపించిన బిజినెస్ లో పెట్టాడు నాన్న. అక్కడ మామయ్య, నాన్న డబ్బులు వాడుకున్నాడు '

'ఇంతకీ ఏం బిజినెస్ అమ్మ అది? నాన్న డబ్బులు, మామయ్య వాడుకోవడం ఏంటి? వివరంగా చెప్పు'

'అదేదో రొయ్య పొట్టు, చేపల దాణా అలాంటివి అమ్మే బిజినెస్ అంట. ఇక్కడ తెలంగాణా లో కొని అటు ఆంధ్రా వైపు వెళ్లి అమ్మి రావడం. చేపల చెరువులు అక్కడ చాలా ఉంటాయట. అంటే ఇక్కడ సరుకును కొని, లారీ మాట్లాడుకుని అక్కడికి వెళ్లి వాళ్లకి అప్పగిస్తే, వాళ్ళు డబ్బులు ఇస్తారు. అవి తీసుకుని రావడం. ఇక్కడ ముందర మనం పెట్టుబడి పెట్టాలి కదా కొనడానికి! అలా లాభం బాగా ఉంటుందని మామయ్య చెబితే నాన్న దగ్గర డబ్బులు లేకపోయినా, అప్పు చేసి అన్నయ్య ఒక దారిలో పడతాడని ఆ బిజినెస్ పెట్టించారు. ఒక నాలుగైదు సార్లు బాగానే జరిగింది. వెళ్ళినప్పుడల్లా పదివేల పై చిలుకే లాభం వచ్చేది. ప్రతిసారి డబ్బులు మామయ్యకిస్తే, మామయ్య వారికి డబ్బులు కట్టి సరుకు చూపించేవాడు. ఒకసారి అలా ఇచ్చిన డబ్బులు మామయ్య వాడేసుకున్నాడు. ఆ విషయం మనకు తెలియక చాలాసార్లు, 'సరుకు ఇంకా రాలేదా' అంటూ నాన్న అడిగాడు. ఏదో అబద్ధాలు చెప్పి అలా అలా సమయం దాటేసిన మామయ్య నాన్న గట్టిగా అడిగేసరికి వాడేసుకున్న విషయం చెప్పాడు. నాన్న కోపంతో బాగా తిట్టి, 'నీ బిజినెస్ ఏమొద్దు, నువ్వేమొద్దు! ఆ డబ్బులు మాత్రం వారంలో ఇవ్వమంటూ' వార్నింగ్ ఇచ్చి వచ్చాడు. మొదటి నుండి నాన్న మొత్తుకుంటూనే ఉన్నాడు, ఇలా అయిన వాళ్ల దగ్గర డబ్బుతో లింక్ పెట్టుకోకూడదు అని. అన్నట్లే అయ్యింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కూడా ఆ డబ్బులు మామయ్య ఇవ్వలేదు. ఇది జరిగి ఆరేడేళ్ళు అవుతుంది. నాన్న అప్పు తెచ్చిన దగ్గర వడ్డీ పెరిగిపోయింది. తర్వాత ఎలాగోలా తీర్చాడులే. కానీ మా తమ్ముడు ఇప్పటివరకు ఇవ్వలేదు. అందుకే మామయ్య అంటే కోపం!' నిట్టూర్చాను నేను.

'అమ్మ! చిన్నప్పుడు అమ్మమ్మ వాళ్ళింటికి వెళ్ళినప్పుడల్లా మమ్మల్ని పొలాల్లోకి తీసుకెళ్లి లేత మొక్కజొన్న కంకులు, దోర జామ కాయలు ఎన్నో ఇచ్చేవాడు. మమ్మల్ని భుజం మీద ఎక్కించుకుని 'మా అక్క కూతురు పట్నం నుండి వచ్చింది' అని చెబుతూ తిప్పేవాడు. నా పెళ్ళికి మామయ్య రాడు అంటే బాధనిపిస్తోంది అమ్మా!' ప్రణవి అంటుంటే మనసు మెలి తిప్పినట్లు అయిపోయింది నాకు.

పెళ్లి జరిగిపోయింది. ప్రణవి అత్తారింటికి వెళ్లి పోయింది.

'తమ్ముడు పెళ్ళికి పిలవలేదని బాధపడ్డాడు' అని అంది చెల్లి. గాఢంగా నిట్టూర్చడం మినహా ఏమీ చేయలేక పోయాను.

ఆ రోజు నా పేరుతో వచ్చిన పుస్తకం, ఉత్తరం చూసి ఆశ్చర్యపోయాను. ఎందుకంటే ఇప్పుడు ఫోన్ లు, వాట్సాప్ లు వచ్చాక ఉత్తరాన్ని అందుకోవడం చాలా సంవత్సరాల తర్వాత ఇది మొదటి సారి. అప్పుడెప్పుడో మా పెళ్లయిన కొత్తలో మా వారు దూరంగా ఉన్నప్పుడు, సెల్ ఫోన్ లు అందుబాటు లో లేని సమయంలో మావారు, నేను ఉత్తరాలు రాసుకునేవాళ్ళం. మా అమ్మ వాళ్ళింట్లో మా అక్కల పెళ్ళిళ్ళైన తర్వాత బావగారికి, అక్కకు సరదాగా ఉత్తరాలు రాసేదాన్ని. అందుకే పాత మధుర జ్ఞాపకాలను గుర్తు తెచ్చిన ఆ ఉత్తరం సంతోషాన్ని కలుగ చేసింది.

అవి ప్రతాప రవిశంకర్ గారి నుండి వచ్చినవి. పైన అడ్రస్ లోనే గుండ్రని ముత్యాల్లా ప్రింట్ చేసిందా అన్నట్లున్న ఆయన చేతి రాత. ఒకసారి చూసిన వారు ఎవరు ఆ రాతను మెచ్చుకోకుండా ఉండలేరు. పుస్తకం ఆయన కథల సంపుటి.

ఉత్తరాన్ని ఆనందంగా విప్పాను. నా కళ్ళు అక్షరాల తో పోటీ పడ్డాయి. నేను ఇచ్చిన పుస్తకంలోని కథలను చదివారని అందులోని లోటుపాట్లను కూలంకషంగా ఒక సమీక్ష లాగా నిర్మోహమాటంగా రాశారు. చివరికి 'ఇలా తప్పులను ఎత్తి చూపిస్తున్నందుకు మరేమీ అనుకోవద్దు అంటూ ' శనార్తులతో ప్రతాప రవిశంకర్' అన్నారు.

నిజానికి అందులో నిర్మొహమాటంగా చెప్పిన కొన్ని విషయాలు నాకు బాధను కలిగించిన మాట వాస్తవమే అయినా ఆయన అలా చెప్పడం వల్ల నేను నా శైలి ఇంకా మెరుగుపరుచుకోవడానికి కారణం అవుతుందని సంతోషించాను.

కథల్లో ఆయన మంచి మంచి పాత పదాలు వాడారు. వీలూ చాలూ, పిదప, మెలాయించు కుని, నక్లాలు వగైరా లాంటివి. అంతే కాదు, ఆయన ఉండే సూర్యాపేటను 'భానుపురి ' అని రాసేరు. అది కూడా ఎందుకో చాలా సంతోషంగా అనిపించింది. ఇంకా ఆయన వాడిన కొన్ని పదాల అర్థాలు తర్వాత ఆ కాలం నాటి పెద్దలను కనుక్కుంటే తెలిసింది. అలాంటి కొన్ని మాటలు, వాడకం లేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి.

అప్పుడు నేను నా పరిస్థితుల వల్ల మా అమ్మాయి దగ్గరికి వెళ్ళే తొందరలో ఉండడంవల్ల మళ్ళీ వెంటనే సమాధానం రాయలేకపోయాను. ఫోన్ లో వెంటనే మాట్లాడాలనుకున్నా, ఆయనలా ఉత్తరమే రాయాలని అనుకున్నందు కేమో వెంటనే మాట్లాడలేక పోయాను. అన్ని విషయాల్లో ఆయన ముందు ఎంతో చిన్న అయిన నన్ను గుర్తు పెట్టుకుని నేనిచ్చిన పుస్తకం చదివి, శ్రమతో ఉత్తరం రాసి ఆయన పుస్తకం కూడా కలిపి పంపించడం నాకు ఆయన పైన ఉన్న గౌరవాన్ని ఇనుమడింప జేసాయి.

రెండు నెలల తర్వాత ఇక ఉత్తరం రాయడం నావల్ల కాదు, అనుకుని సెల్ ఫోన్ లో ఆయనతో మాట్లాడాను. చాలా సంతోషంగా రిసీవ్ చేసుకున్నారు. 'దేవి గారు! మీలో మంచి రచయిత్రి ఉన్నారు. అయితే దానికి మీరు కొంత సాధన చేసి పదును పెట్టాల్సి ఉంటుంది' అంటూ చాలా బాగా మాట్లాడారు.

అలా అప్పుడప్పుడు వారానికోసారో నాలుగు రోజులకు ఒకసారో ఫోన్ చేస్తుండేవారు. కొన్ని స్టోరీ లైన్ లు చెప్పి తప్పక రాయమని ప్రోత్సహిస్తుండే వారు. నా పనుల్లో పడి నేను అస్సలే రాయక పోయేదాన్ని. ఫోన్ చేసి 'దేవీ గారు! ఆ దేవుడు కేవలం కొంత మందికి మాత్రమే ఇలా రచనలు చేసే కళనిస్తాడు. అది అందరికీ రాదు కదా! మనం ఆయన ఇచ్చిన కళ ఉపయోగించు కోలేక పోతే 'అయ్యో! అనవసరంగా వీరికి ఇచ్చానే! వీరికి బదులు వేరేవారికి ఇచ్చినా బావుండేది' అనుకుంటాడు.' అనేవాడు.

ఆయన చిత్తు ప్రతి (రఫ్ కాపీ) రాయకుండానే సరాసరి ఫెయిర్ ప్రతి రాస్తారని విని ఆశ్చర్య పోయాను. పైగా 'మన రచనలు, కావాలని పత్రికల వారు వేసుకునేలా ఉండాలి అంటే, మనం రాసే శిల్పం అంతబాగా ఉండాలి.' అనేవారు.

మాటవరసకి 'నేను ఎప్పుడైనా ఇటు వచ్చినప్పుడు రండి సర్' అన్నాను. అయితే ఆయన నిజంగానే వస్తారని నేను ఊహించలేదు. ఆ రోజు పొద్దున నేను పనిలో ఉండగా ఫోన్ వచ్చింది ప్రతాప రవిశంకర్ గారి నుండి.

'దేవి గారు! నేను ప్రస్తుతం బస్సు లో ఉన్నాను. మీ దగ్గరికి వస్తున్నాను గంటలో అక్కడ దిగుతాను.దిగాక మళ్లీ ఫోన్ చేస్తాను' అని పెట్టేసారు.

నాకు ఒక్కసారిగా గుండె ఝల్లుమంది. ఇదేంటి ఈయన! ఏదో మాట వరసకి ఇటు వచ్చినప్పుడు రమ్మంటే, అలా వచ్చేయడమే? నేను కనీసం మా వారికి కూడా చెప్పలేదు. ఒకవేళ నేను ఏదైనా ఊరికి వెళితే ఏం చేసేవారు? అనిపించింది.

మావారికి విషయం చెప్పాను. అప్పటికి  ఆఫీసుకి వెళ్ళే సమయం అయ్యింది. ఆఫీసు ఇంటికి దగ్గరగానే ఉంటుంది. ఆయన వచ్చే సమయానికి సరిగ్గా లంచ్ టైం అవుతుంది. కాబట్టి భోజనం సిద్ధం చేశాను. ఆయన బస్టాండ్లో దిగానని ఫోన్ చేయగానే, కార్లో ఇద్దరం కలిసి వెళ్ళాము. అక్కడ బస్టాండ్ లో పేపర్ చదువుతూ ఉన్నారాయన. ఆయన సరిగా నడవడం కూడా కష్టంగానే ఉంది. కర్ర పట్టుకున్నారు. నెమ్మదిగా మా వారు ఒక చెయ్యి పట్టుకుని తీసుకు వచ్చి కార్లో కూర్చోబెట్టారు. నడవడమే కష్టంగా ఉన్న ఆయన మొదటి అంతస్థుకి ఎలా ఎక్కుతారు అని భయపడ్డాను. అయితే ఆయన మాత్రం భరోసాగా, 'మరేం పర్వాలేదు దేవి గారు! నెమ్మదిగా పైకి ఎక్కుతాను. అనారోగ్యాలు ఎప్పటికీ ఉండేవి. కానీ మిమ్మల్ని మరోసారి కలవడం, ఇలా రావడం సాధ్యం కాకపోవచ్చు. నేను హైదరాబాద్ కి ఆరోగ్యం చూపించుకోవడానికి వచ్చాను. మా ఊరికి వెళ్ళే దారిలో మీరు ఉన్నారు. కాబట్టి మిమ్మల్ని కలిసి వెళ్లాలని పించింది. అందుకే సరాసరి వచ్చేసాను' అంటూ చాలా సేపు మా ఇద్దరితో రకరకాల విషయాలు మాట్లాడారు. మాతోపాటు కలిసి భోజనం చేశారు. వంటలు చాలా బాగున్నాయి అని మెచ్చుకున్నారు. అసలు అనారోగ్యం ఆయన శరీరానికే, కానీ ఆయనకు లేదు అనిపించేలా ఉంటాయి ఆయన మాటలు.

ఛలోక్తులు, హాస్యోక్తులు, నర్మగర్భ మైన మాటలు ఆయన సొంతం. ఆయనతో మాట్లాడితే కాలం తెలియకుండా గడిచిపోతుంది. ఇక  ఆఫీసుకి ఫోన్ చేసి మా వారు హాఫ్ డే రానని చెప్పేశారు. ఆయన దానికి ఫీల్ అవుతున్నట్టు కూడా అనిపించలేదు. మా వారికి ఆయన ఛలోక్తులు బాగా నచ్చాయి. అందుకే ఇంట్లో ఉన్న శాలువా కప్పి, మంచి బహుమతి ఇచ్చి సత్కరించారు. ఆయనతో కలిసి ముగ్గురం ఫోటోలు కూడా దిగాము. ఆయనకు కూడా మా ఆతిథ్యం బాగా నచ్చింది. రచనలోని చాలామెలకువలు తెలిపారు. ఆయన రాసిన నవల నాకు ఇచ్చారు.

'ఇది నా దగ్గర ఒక్కటే కాపీ ఉంది. కాబట్టి తప్పనిసరిగా మీరు వచ్చేప్పుడు తీసుకొచ్చి నాకు ఇవ్వాలి'అన్నారు. 'సరే' అన్నాను.

వెళ్లేప్పుడు ఒక ఆత్మీయుడు వెళుతున్నట్లుగా బాధనిపించింది. పెద్దాయన ఆయన కాళ్లు మొక్కాము. ఆయన కూడా మా వారిని, 'బావగారు' అంటూ సంబోధించి, బంధం కలుపుకున్నారు. వెళ్లేప్పుడు తప్పకుండా తమ ఇంటికి భానుపురి రావాలని ఇద్దరికీ పదేపదే చెబుతూ వీడ్కోలు తీసుకున్నారు. ఆయన వెళ్లినా, ఆ పరిమళం ఒక వారం రోజులు మమ్మల్ని వెంటాడుతూనే ఉంది.

శ్రీవారు మేనేజర్ కావడం వల్ల బాధ్యతలు బాగా ఉంటాయి. కుటుంబ బాధ్యతలతో నేను, ఆఫీస్ బాధ్యతలతో ఆయన బిజీ అయిపోయాము. కానీ తప్పనిసరిగా కనీసం పదిహేను రోజులకు ఒకసారైనా ప్రతాప రవిశంకర్ గారు ఫోన్ చేసేవారు. 'ఎప్పుడొస్తున్నారు బావగారు?' అంటూ అడిగితే, మా వారు ఇబ్బంది పడి పోయేవారు. ' తప్పనిసరిగా వస్తాను బావగారు' అనేవారు.

ఒకసారి ఆయన 'తప్పనిసరిగా ఈ ఆదివారం రావాలి' అని అడిగారు. ఆ ఆదివారం మేము శిరిడి వెళ్లడం వల్ల అటు వెళ్తున్నామని చెప్పాము. ఆయన వెంటనే, 'షిరిడిలో నమస్కారాలు సాయిబాబా కు సమర్పించి అక్కడి నుండి తనకు భజన చేసే తాళాలు తీసుకు రమ్మని 'అడిగారు. నిజానికి మాది చాలా బిజీ షెడ్యూల్. 'దానికోసం ప్రత్యేకంగా షాపింగ్ చేసే సమయం లేదని చెబుదాం' అని నేను వారిస్తున్నా మా వారు వినకుండా తాళాల కోసం తిరిగి మంచివి రెండు జతలు తీసుకున్నారు.

అక్కడి నుండి వచ్చాక ఫోన్ చేసి, 'ఎప్పుడు తీసుకుని వస్తున్నారు' అని అడిగారు. ' త్వరలో' అని చెప్పాను.

తర్వాత ఇక రెండు నెలల తర్వాత ఆయన ఫోను ఎందుకో స్విచాఫ్ అయింది. ఎవరు ఎత్తడం లేదు. నాకు భయం వేసింది. ఒక వారం తర్వాత ఒక అపరిచిత నెంబర్ నుండి కాల్ వచ్చింది. ఎత్తగానే 'దేవి గారు! బావున్నారా! బావగారు బావున్నారా?' అంటూ పలకరించారు. మనసు సంతోషంతో నిండిపోయింది. కుశల ప్రశ్నలు అయ్యాక, ' ఏమైందండీ? ఆ తాళాలు, ఆ పుస్తకం తీసుకుని మీరు ఎప్పుడు వస్తారు? అని అడిగారు.

'త్వరలో వస్తాను సార్' అన్నాను.

'ఇప్పటికి ఎన్ని సార్లు అడిగాను రమ్మని. నిజానికి ఆ తాళాలు ఎందుకు తీసుకురమ్మన్నానో తెలుసా! అది ఇవ్వడం కోసమైనా మీరు ఇక్కడికి వస్తారని. అలాగే ఆ పుస్తకం ఎందుకు మీకు ఇచ్చానో తెలుసా! అది ఇవ్వడానికైనా మీరు వస్తారని. మీరు వస్తే తప్పనిసరిగా బహుమతి వచ్చే మంచి ప్లాట్ చెప్తాను. ఈసారి తప్పక వస్తారు కదూ !' అన్నారు. సిగ్గనిపించింది. తర్వాత ఆయనకి ఫోన్ చేయాలంటే ఇబ్బందిగా అనిపించింది.

ఒక నెల రోజులు అయ్యాక ఆయనే మళ్ళీ ఫోన్ చేశారు. ఈసారి కుశల ప్రశ్నలు అయ్యాక, 'అసలు నా బొందిలో ప్రాణం ఉండగా, మీరు వస్తారా?' అని అడిగారు. మనసు చివుక్కుమంది. మా వారి కి ఆ మాట చెబితే చాలా బాధ పడ్డారు. ఈసారి తప్పనిసరిగా వెంటనే వెళదాము అన్నారు.

ఆ వేడిలో అయితేనే మా వారు బయలుదేరతారు అని, ఆ ఆదివారం వెళ్ళడానికి ప్లాన్ చేసి శనివారం ఆయనకీ ఫోన్ చేసాను వస్తున్నామని.

'అయ్యో! నేను మెడికల్ చెకప్ కని హైదరాబాద్ వచ్చాను. నేను రాగానే చెబుతాను' అంటూ ఎంతో నొచ్చుకున్నారు. ఆయన నాలుగురోజులకే, 'వచ్చాను, త్వరలో మా అమ్మాయి పెళ్లి కూడా ఉంది ఈలోగానే త్వరగా రండి' అని చెప్పినా మళ్లీ ఏవో బాధ్యతలతో రెండు నెలలు వెళ్ళలేకపోయాము.

ఆ రోజు రాఖీ పౌర్ణమి. మా తమ్ముడితో నాకు బంధం తెగిపోవడం వల్ల రాఖీ కట్టక ఏడెనిమిది సంవత్సరాలు అవుతుంది. దానితో ఈసారి రాఖీ కట్టడానికి, సరాసరి రవిశంకర్ అన్నయ్య దగ్గరికి వెళ్దామని మా వారిని ప్రిపేర్ చేసి, మాట తీసుకున్నాను. ఆయనకు ఇష్టమైన తాళాలు, పుస్తకము, ఆ వదిన గారికి చీర అన్నీ తీసుకుని మంచి రాఖీ, ఆయనకు ఇష్టమైన సున్నుండలు స్వయంగా తయారు చేసి (ఆ రోజు మా ఇంటికి వచ్చినప్పుడు, నేను పెట్టినపుడు అది తనకు ఇష్టమని చెప్పారు) అవన్నీ తీసుకుని ఆయన లాగానే సర్ప్రైజ్ చేద్దామని ఇద్దరం వెళ్ళాం. నా మనస్సు, 'అన్నయ్యా!' అని నేను పిలిస్తే ఆయన పొందే ఆనందాన్ని తలుచుకుని పదేపదే సంతోషపడుతుంది.

అడ్రస్ అంతకుముందే మాకు చెప్పడం వల్ల సులభంగానే వెళ్ళాము. అల్లంత దూరంలో ఉండగానే వారి ఇంటి ముందర టెంట్ వేసి ఉంది. వాళ్ళ అమ్మాయి పెళ్లి అని చెప్పినట్టు గుర్తు. అదే అయి ఉంటుంది. అయ్యో! ఇలాంటి సమయంలో వచ్చాను ఏంటి? అనుకున్నాను. కానీ ఆ టెంట్ ఆనందానికి ప్రతీకలా ఆర్భాటంగా లేదు. బయట కుర్చీల్లో కూర్చున్నవారు కూడా సంతోషంగా లేరు. బయట కాలుతున్న కట్టెలు చూసి ఎందుకో మనసు కీడు శంకించింది. లోపలికి వెళ్లాను. ఆయన ఫోన్ కి ఫోన్ చేస్తే ఎవరు ఎత్తడం లేదు. చాలామంది లోపల కూర్చుని ఉన్నారు. అక్కడ రవిశంకర్ గారి పార్థివ దేహం నన్ను వెక్కిరిస్తూ కనబడింది.

'నా బొందిలో ప్రాణం ఉండగా వస్తారా?' అన్న ఆయన మాటలు పదే పదే చెవుల్లో గింగురు మంటుంటే అలాగే కూలబడి పోయాను. నా చేతిలోని తాళాలు శబ్దం చేస్తూ ఆయన కాళ్లదగ్గర పడిపోయాయి. నాకళ్ళు రెండూ గంగా గోదారులయ్యాయి. 'నన్ను క్షమించన్నయ్యా ' అంటూ ఏడుస్తున్న నన్ను, నా చేతిలోనుండి కింద పడిన రాఖీ, స్వీట్ చూసి నేను ఎవరో ఎందుకు ఏడుస్తున్నానో తెలియని అందరూ బిత్తరపోయారు. మా వారు నన్ను బయటకు తీసుకొచ్చారు.

వాళ్ళ అమ్మాయి అనుకుంటా, ఏడుస్తున్న నన్ను, ఏడ్చి ఏడ్చి ఉబ్బిన కళ్ళతో బయటకు వచ్చి కలిసింది. 'మీ పేరు దేవిగారా?' అంటూ.

తలూపాను ఏడుస్తూనే.

'నాన్న చాలా సార్లు మీ గురించి చెప్పారు. మీ కోసం చీర బావగారు అంటూ అంకుల్ కోసం డ్రస్ తెచ్చి పెట్టారు. మీరు ఆయన్ని గౌరవించిన విషయం. ఆ ఫోటోలు చూపుతూ ఎంతో సంతోష పడేవారు. మీరు వచ్చే సరికి మనకు అందనంత దూరం వెళ్ళారు' ఏడుస్తూనే చెప్పింది, మేము వెళితే ఆ అవకాశం పోతుంది అనుకుందేమో! ~ నా ఏడుపు ఇంకా తీవ్రమయ్యింది.

'గోవిందా! హరి గోవిందా!' లోపల భజన బృందం వారు నేను తెచ్చిన తాళాలు మోగిస్తూ భజన చేస్తున్నారు. ఆ తర్వాత అసలు అక్కడ కార్యక్రమాలు ఎలా పూర్తయ్యాయి నాకే తెలియదు. ఆ షాక్ నుండి కోలుకోవడం చాలా కష్టమైంది.

ఆ బాధ లో ఉండగా మా చెల్లెలు ఫోన్. 'అక్క! నీకు తెలుసా ?తమ్ముడికి ఆరోగ్యం బాగా క్షీణించింది. షుగర్ ఎక్కువ అయింది అంట. నేను మీ మరిది వెళ్లి చూసి వచ్చాము. పరిస్థితి బాలేదు' అంది. ఇంకా అంతకుమించి చెప్పడానికి దానికి నోటి మాటలు రావడం లేదు. నాకు మనసు మెలి తిప్పి నట్లయింది. ఎందుకో ప్రతాప రవిశంకర్ గారు గుర్తొచ్చారు. పదేపదే ఆయన అన్న మాటలు గుర్తొచ్చాయి. అసలు ఏ బంధం లేకుండా అంత దూరం నుండి ఆరోగ్యం సహకరించకపోయినా, ప్రాణంతో ఉండగా బంధాన్ని కలుపుకోవాలని వచ్చారు. నేను అన్నీ ఉన్నా ఉన్న బంధాన్ని తెంచుకుంటున్నాను. ఒకసారి లోకం విడిచి వెళితే వాళ్లకు మనం ఏమైనా చెప్పుకోవాలి అన్నా చెప్పుకోలేక జీవితాంతం ఆ బాధ వెంటాడుతుంది.

నా మనసు అల్లకల్లోలంగా ఉంది. మా వారి దగ్గరకు వెళ్లి,' ఏవండీ ! నేనొక వరం అడుగుతాను ఇస్తారా?' అన్నాను. 'అదేంటి? అలా అడుగుతున్నావ్. ఏంటో చెప్పు' అన్నారు.

‘మీరు ప్రతాప రవిశంకర్ గారి దగ్గరికి వెళ్ళినప్పుడు ఏం జరిగిందో చూశారు కదా! ఈ వయసులో మనకి ఈ పంతాలు పట్టింపులు అవసరమా? ఒక్కసారి మా తమ్ముడి దగ్గరికి వెళ్ళాలని ఉందండి. వాడి కి ఆరోగ్యం బాగా లేదంట మా చెల్లి చెప్పింది’ అన్నాను. ఆయన మౌనం వహించారు. మౌనం అర్ధాంగీకారం అని తెలిసిన నేను, ఇంకా కొంచెం పొడిగించాను. దానికి ఆయన, ‘అది కాదు. తప్పు చేసింది ఆయన. కనీసం ఇలా జరిగింది, నన్ను క్షమించండి అని కూడా అడగకుండా ఉన్నా, వాడి దగ్గరికి మనమే తలవంచుకుని వెళ్లడం ఏంటి ?’ అన్నారు.

‘అది కాదండి. ఇప్పుడు ఆరోగ్యం బాగాలేదు. కూతురు పెళ్ళికి పిలవలేదని బాగా బాధ పడ్డారు. ఒక్కసారి నా మాట కాదనకండి’ అన్నాను.

అప్పుడే నా కూతురు అల్లుడు కూడా వచ్చారు. వాళ్ళను తీసుకుని వెళ్ళాము. 10 సంవత్సరాల తరువాత అక్కడికి అడుగుపెడుతుంటే కాళ్ళు వణికాయి. చిన్నప్పుడు అమ్మమ్మ ఇల్లు అని వచ్చి మామయ్య తో చేసిన అల్లరి అంతా నా కూతురు గుర్తు తెచ్చుకుని కళ్ళ నిండా నీళ్ళు నింపుకుంది. మంచంలో పడుకుని ఉన్నాడు తమ్ముడు. గుమ్మంలో ఉన్న మమ్మల్ని చూసి మరదలు ఆప్యాయంగా ఆహ్వానించింది. ‘ఇన్ని సంవత్సరాలక యినా మేము గుర్తొచ్చాము’ అంది.

లోపలికి వెళ్ళాక తమ్ముడు మమ్మల్ని చూడగానే, కళ్ళనిండా నీళ్ళు పెట్టుకుని సహకరించని రెండు చేతులను దగ్గరకు చేర్చుకుని తలను వంచి నమస్కరించాడు. వాడి కళ్లనుండి నీళ్లు కారి పోతున్నాయి. నా కళ్ళు అప్పటికే వర్షిస్తున్నాయి.

నెమ్మదిగా అనుకుంటున్నట్టుగా, వాడు మాట్లాడటం మొదలు పెట్టాడు.

‘బావ! నన్ను క్షమించండి. బావ, నేను చాలా పెద్ద తప్పు చేశాను. అప్పుడు నాకు పీకల మీద ఉన్న ఒక అప్పు, కాబట్టి మీ డబ్బు వాడుకున్నాను. మీరు గుర్తించక ముందే వారంలో మళ్ళీ వేరే చోట నుండి తెచ్చి సర్దుదాం అనుకున్నాను. కానీ వీలు కాలేదు. ఈ లోగా మీరు అన్న మాటలు, నా మనసును తూట్లు పొడిచాయి. మా అక్క రాఖీ కోసం, ఇప్పటికీ నా చేయి ప్రతి సంవత్సరం ఎదురుచూస్తూనే ఉంది. రాఖీ కడుతూ ఆడపడుచులు సోదరుని క్షేమాన్ని కోరుకుంటారు, అంటారు. అలా ఆడబిడ్డను మోసం చేసినందుకు ఏమో, నాకు ఇలాంటి గతి పట్టింది. కనీసం నేను ఈ సమయంలో నైనా నా తప్పును ఒప్పుకోకపోతే, వెళ్ళాక నా ప్రాణం పోయిన తర్వాత కూడా నేను చెప్పలేక పోయిన బాధ నన్ను వెంటాడుతూనే ఉంటుంది. ఇప్పటికీ నేను రాలేని స్థితిలో మీరు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇది నా చివరి కోరిక, మీకు ఈ క్షమాపణ చెప్పడం, మీ డబ్బులు అందివ్వడం. ఆ డబ్బులు కూడా ఇప్పుడు అరేంజ్ చేశాను. క్షమించండి బావ. ఇప్పుడు నా ప్రాణం పోయినా నాకు ఏ బాధ లేదు’ అన్నాడు.

‘అయ్యో! అంత మాట అనకురా ! డబ్బు ఇవ్వాళ ఉంటుంది రేపు పోతుంది. కానీ డబ్బుతో బంధం ఇన్ని రోజులు కాదనుకుని నేను తప్పు చేశాను’ అన్నారు మా వారు. నేను ఆశ్చర్యంగా చూసాను. ఆ సన్నివేశాన్ని హర్షిస్తున్నట్లు దేవుని గుడి లోని గంటలు శుభమన్నట్లు మోగాయి. చిత్రంగా మరో నెల రోజుల్లో తమ్ముని ఆరోగ్యం మెరుగు పడింది. బంధానికి నిజంగా ఎంత బలం అనిపించింది.

★★★★★★★★★★★★★★★★★★★★★★

# అదిగో పులి

## కొయిలాడ రామ్మోహన్ రావు

"సార్ అటు చూడండి" అంటూ చిన్నగా కేక వేసాడు కొత్తగా డ్యూటిలో చేరిన, ఏనిమల్ అటెండెంట్ శివ. అతని వైపు ఆదుర్దాగా చూసాను వెంటనే. భయంతో నిలువెల్లా వణికిపోతున్నాడతను. డిసెంబర్ నెలలో ఉదయం ఆరుగంటలకు, వణికించే చలిలో కూడా అతనికి చెమటలు పట్టాయి. అతని పరిస్థితికి విస్మయం చెందుతూ ముందుకు చూసాను. చలికాలపు మంచుతెర 'జూ పార్క్' నంతా కప్పేసింది. ఇరవై అడుగులు దాటితే, ఏదీ స్పష్టంగా కనిపించడం లేదు. మాకు కాస్త దూరంలో ఏదో ఒక నీడలాంటి ఆకారం కనిపిస్తుంది. అప్పుడప్పుడే విచ్చుకుంటున్న వెలుతురులో అదొక జంతువని గుర్తించాను గానీ, అదేమిటో అర్థం కాకుండా ఉంది. కళ్ళు పొడుచుకు చూస్తేనే గానీ అదొక పులిలాంటి జంతువని తెలియలేదు. అయితే దాని సైజు గానీ రంగు గానీ గుర్తించేటంత స్పష్టత లేకపోవడంతో అదేమిటన్నది, నా బుర్రకు తట్టడం లేదు. బోనులో ఉండాల్సిన పెద్ద పులా? చిరుత పులా? లేదా మా జూకి ఆనుకొని ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన చిరుతపులా? అన్న విషయాన్ని తేల్చుకోలేక పోతున్నాను. మా 'జూ' లోకి అడివి చిరుతలు వస్తూ ఉండడం తరచూ జరుగుతున్నదే. 'అదే నిజమయితే కొంతనయం' అనుకున్నాను ఆశగా.

దాని వెనుక మేమున్నాం. దానిని కాస్త సమీపించినా అది గుర్తుపట్టే స్థితిలో లేనట్లు కూర్చుంది. ముందు కాళ్ళు నిటారుగా నిలబెట్టి, వెనుక కాళ్ళ మీద కూర్చుని, తోకను మెల్లగా అటూ ఇటూ కదిలిస్తున్న తీరును బట్టి, అదొక అయోమయపు స్థితిలో ఉందని, కాస్సేపటి వరకూ కదిలేలా లేదని నాకు అనిపించగానే, నాకున్న అనుభవం ప్రకారం అది అడివి చిరుత కాదని, బోను లోంచి తప్పించుకు వచ్చిన పెద్ద పులి లేదా చిరుతపులి గానీ కావచ్చు అని నాకు అర్థం అయింది. 'ఏదో రకంగా బోను లోంచి తప్పించుకొని వచ్చి, దారి తప్పి తన యథాస్థానానికి చేరడానికి మార్గం తోచక, అయోమయంలో పడినట్లుంది' అనిపించింది నాకు, దాని తీరుతెన్నులు చూస్తుంటే. ఆ ఆలోచన రాగానే భయంతో వణికిపోయాను. కాసేపట్లో స్టాఫ్ అంతా వచ్చేస్తారు. తొమ్మిదయ్యే సరికి సందర్శకులు రావడం మొదలు పెడతారు. ఈ లోగా దానిని ఎలా పట్టుకోవడం? ఆరువందల ఎకరాల జూ పార్కులో, అతి తక్కువ సమయంలో, ఎవరికీ ఏ హానీ జరగకుండా దానిని ఎలా పట్టుకుంటాం? ఉదయం నుంచి స్టాఫ్ వస్తూ ఉంటారు కాబట్టి మెయిన్ గేటు తెరిచే ఉంటుంది. దాని ద్వారా అది బయటకు పోతే?.... కేవలం బయట కుక్కలు లోపలకు రాకుండా కట్టిన ప్రహరీ గోడను అవలీలగా దూకి బయటకు పోతే? ..... పరిస్థితి ఏమిటి? అదే జరిగితే ఎంత అల్లకల్లోలం అయిపోతుంది? ......ఇలాంటి ప్రశ్నలు నా బుర్రను తొలిచేస్తున్నాయి. వీటికి తోడు శివ గోల ఒకటి. "సార్ అది వెనక్కి తిరిగి చూసిందంటే, మన పని అయిపోయినట్లే. పదండి సార్, దూరంగా వెళ్ళిపోదాం" అంటూ ఏడుస్తూ నా చెయ్యి పట్టుకొని లాగుతున్నాడు. మేమిద్దరం, వెనక్కి చూసుకుంటూ వేగంగా నడవడం ప్రారంభించాం. శివ గోలతో నా బుర్రేమీ పనిచేయడం లేదు.

సరిగ్గా అదే సమయంలో రాఘవేంద్ర మా దగ్గరకు వస్తూ " ఏం జరిగింది సార్?" అని అడిగాడు. "పులుల బోనులు కడిగే డ్యూటి నీదేనా?" అని అడిగాను. "అవును సార్. ఆ పని పూర్తి చేసుకొని వస్తున్నాను. ఏమయింది సార్?" అని అడిగాడు. విషయం క్లుప్తంగా చెప్పి, "బండెక్కు" అంటూ నా మోటార్ సైకిల్ స్టార్ట్ చేసాను. పులికి కనబడకుండా వేరే దార్లో వెళుతూ మిగిలిన అటెండెంట్లను పులుల బోనుల దగ్గరకు రమ్మని కబురు పంపాను. మేమిద్దరం బోనుల దగ్గరకు రాగానే, బండి ఆపకుండానే, రాఘవేంద్ర కిందకు దూకి, ఆదరాబాదరాగా బోనులన్నీ చెక్ చేసాడు. అది పూర్తి కాగానే పాలిపోయిన ముఖంతో నాకు ఎదురొచ్చి, "సార్ ...పొరపాటు జరిగిపోయింది. 'రోజీ' బయటకు పారిపోయింది. అదే మనకు అక్కడ కనబడిన పులి" అన్నాడు వణికే గొంతుతో.

రోజీ ఒక ఆడపులి. వారం రోజుల క్రితమే అది మూడు పిల్లలను కన్నది. సాధారణంగా ఆడ పులులు, వాటి కూనలకు రెండు నెలల వయసు వచ్చేవరకు, బాగా కనిపెట్టుకొనే ఉంటాయి. వాటిని వదిలి వెళ్ళవు. కానీ రోజీ బయటకెళ్ళే పరిస్థితి కల్పించబడింది. ఇది ఖచ్చితంగా రాఘవేంద్ర పొరపాటే. రెండ్రోజులుగా అతను అన్యమనస్కంగా ఉంటున్నాడు. నాకతను పదేళ్లుగా తెలుసు. చాలా సిన్సియర్ గా పనిచేస్తాడు. ఏనాడూ పొరపాటు చేయని రాఘవేంద్ర ఇంత పెద్ద పొరపాటు చేయడం, నిజంగా పెద్ద వింతే. అతన్ని ఇప్పుడు తిట్టి ప్రయోజనం లేదు. ఏదో ఒకటి చేయాలి. ఏది చేసినా చాలా త్వరగా చేయాలి. ఎవరితోనూ సంప్రదించడానికి గానీ, క్యూరేటర్ లాంటి పెద్దవాళ్లతో చర్చించడానికి గానీ సమయం లేదు. అసిస్టెంట్ క్యూరేటర్ గా నేనే ఒక నిర్ణయం తీసుకొని, తొందరగా అమలుపర్చాలి. 'ఏం చేయాలి? ఏం చేయాలి?' అనుకుంటూ నన్ను నేనే ప్రశ్నించుకుంటూ బుర్ర బద్దలు కొట్టుకుంటుండగా, మెరుపులా ఒక ఆలోచన తట్టింది. అయితే దానిని ఆచరణలో పెట్టడానికి పెద్ద సాహసమే చేయాలి. రిస్క్ చాలా ఎక్కువ. దాంట్లో ఎక్కువ భాగం రాఘవేంద్రకే. సంకోచిస్తూనే నా ఆలోచనను బయటపెట్టాను. రాఘవేంద్ర వెంటనే ఒప్పుకున్నాడు. "నా తప్పు దిద్దుకోవడానికి, నేను ఎంత సాహసమయినా చేస్తాను. ఇంకేమీ ఆలోచించకండి సార్" అంటూ నన్ను తొందరపెడుతుంటే, ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయాను. ఈలోగా ముగ్గురు అటెండెంట్లు వచ్చారు. వాళ్లందరికీ నా ప్లాన్ చెప్పి, వాళ్ళ విధులు బోధపరిచాను.

నా ప్లాన్ ప్రకారం రాఘవేంద్ర ఒక పులి పిల్లను పట్టుకుని, నా వెనుక కూర్చున్నాడు. మోటార్ సైకిల్ స్టార్ట్ చేసి పులి ఉన్న రోడ్డుకు సమానాంతరంగా ఉన్న రోడ్డు వైపు పోనిచ్చాను. అతను భయంతో వణకడం గుర్తించాను. నిజానికి నేను కూడా భయంతో కంపిస్తున్నా, ధైర్యాన్ని కూడగట్టుకుంటున్నాను. మేమున్న రోడ్డుకు, పులి కూర్చుని ఉన్న రోడ్డుకు మధ్య దట్టమయిన పొదలు ఉన్న కారణంగా పులి మమ్మల్ని గుర్తించే అవకాశం లేదు. కానీ పొదల మధ్య ఉన్న చిన్న సందు ద్వారా దానిని నేను చూడగలుగుతున్నాను. మేము చేయబోయే శబ్దం మాత్రం దానికి వినిపించే అవకాశం మెండుగా ఉంది. నా సూచన మేరకు రాఘవేంద్ర పులి కూన తోకను

మెలిపెట్టేసరికి, అది బాధతో గట్టిగా అరిచింది. నేను ఊహించినట్లే ఆ ఆడపులి ఠక్కున లేచి, గట్టిగా గాండ్రించింది. తన పిల్లకు ప్రమాదం వాటిల్లిందన్న విషయం దానికి స్పష్టంగా తెలియడంతో, శబ్దం వచ్చిన దిశ వైపు గెంతింది. కొద్ది క్షణాల్లోనే పొదలను దాటుకొని మా వైపు వచ్చేసింది. మా ఇద్దరికీ గుండెలు అదిరిపోతున్నాయి. చాలా వేగంగా బండిని నడుపుతూ పులి బోనుల వైపు పోనిచ్చాను. అది శరవేగంతో మమ్మల్ని వెంబడిస్తుంది. దురదృష్టవశాత్తు దానికి మా మీద దాడి చేసే అవకాశం దొరికితే, మొదట దెబ్బ తినేది, ప్రాణాలను కోల్పోయేది రాఘవేంద్రే. ఆ విషయం స్పష్టంగా తెలిసినా, అంత సాహసానికి ఒడిగట్టినందుకు, అతన్ని మనసులోనే అభినందిస్తూ, బండిని లాఘవంగా నడుపుతూ, పులి బోనుల దగ్గరకు చేర్చాను. రెండు బోనుల మధ్యలో ఉన్న కారిడార్ లో పులి కూనను వదిలి, మేమిద్దరం ఖాళీగా ఉన్న 'పగటి బోన్' లో దూరగానే, మా అటెండెంట్లు దాని తలుపు మూసేశారు. అప్పటికే మమ్మల్ని తరుముకొస్తున్న పులి కారిడార్ లోపలకు వచ్చేసింది. వెంటనే కారిడార్ తలుపు కూడా మూసేశారు. పులి నాలుకతో కూనను ఆప్యాయంగా నాకి, మా వైపు గుర్రుగా చూసింది. ఆ తర్వాత పులి, కూనను నోట కరచుకొని 'రాత్రి బోను' లోకి వెళ్లి, మిగిలిన పిల్లలు ఎలా ఉన్నాయోనని చూడడంలో నిమగ్నమయిపోగానే, ఆ బోను కూడా మూసివేయడంతో, అందరం తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాం.

★★★★★★★★★★

ఉదయమే ఆ సంఘటన జరగడం వల్ల, మా 'జూ' లో కొద్దిమంది ఉద్యోగులకు మాత్రమే ఆ విషయం తెలిసింది. వారందరితో సమావేశం ఏర్పాటు చేసి, 'ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని, దాని వల్ల రాఘవేంద్ర ఉద్యోగం పోయే ప్రమాదం ఉందని, ఈ విషయం పైకి పొక్కకుండా అందరూ సహకరించాలని, నేను కూడా గట్టి ప్రయత్నం చేస్తానని' చెప్పాను. "మాలాంటి కింది స్థాయి ఉద్యోగుల కోసం మీరే ముందుకొస్తే, మేమెందుకు సహకరించం సార్? పాపం రాఘవేంద్ర ఇప్పటికే పెద్ద కష్టంలో ఉన్నాడు. ఇప్పుడు మరో కొత్త సమస్య వచ్చింది..." అంటూ నోరుజారినట్లు నాలుక కరుచుకున్నాడు, సీనియర్ అటెండెంట్ గోవర్ధన్. మిగిలిన వారంతా అతని వైపు కోపంగా చూసారు. రాఘవేంద్ర ముఖం నల్లబడింది. సిగ్గుతో తలదించుకున్నాడు. బహిరంగంగా చర్చించ కూడని విషయమేదో గోవర్ధన్ బయట పెట్టబోయి ఆగిపోయాడని నాకు అర్ధమయింది. అందరిని మరోసారి హెచ్చరించి, రాఘవేంద్రను తప్ప, మిగిలిన వారిని పంపేసాను.

★★★★★★★★

రాఘవేంద్రకు కాఫీ కప్పు అందిస్తూ "ఇప్పుడు చెప్పు. అసలేం జరిగింది? ఏనాడూ చిన్న పొరపాటు చేయని నువ్వెందుకిలా చేసావు? రెండ్రోజులుగా నీలో వచ్చిన మార్పును గమనిస్తూనే ఉన్నాను. ఎప్పుడూ చలాకీగా ఉండే నువ్వు బాగా డల్ అయిపోయావు? చాలా పరధ్యానంగా ఉంటున్నావు. గోవర్ధన్ చెప్పినట్లు, నీకొచ్చిన కష్టం ఏమిటి?" అంటూ అనునయంగా ప్రశ్నించాను. అలా అడగ్గానే, ఒక్కసారిగా బరస్ట్ అయిపోయాడు. అతని దుఖం కట్టలు తెంచుకుంది. చిన్న పిల్లాడిలా ఏడవడం మొదలుపెట్టగానే నిర్ఘాంతపోయాను. అతన్నలా చూస్తుంటే నా గుండె నీరయింది. అప్రయత్నంగా నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

చాలా సేపటికి గానీ రాఘవేంద్ర తేరుకోలేదు. ఆ తర్వాత మెల్లగా నోరువిప్పి, బాంబ్ పేల్చాడు "మా ఆవిడ ఒక్కగానొక్క కొడుకును వదిలేసి, ఒక వెధవతో లేచిపోయింది సార్" అంటూ గొల్లుమన్నాడు. ఆ మాట వినగానే నాకు మతి పోయింది. అతని భార్య 'వసుమతి', కొడుకు 'బబ్లూ' ఒక్కసారిగా నా కళ్ళముందు కదలాడినట్లయింది. "మై గాడ్ !! అంత పని జరిగిందా? ఆమె ఎందుకలా చేసింది? నీలాంటి మంచి భర్తను, చక్కటి పిల్లాడిని వదిలేసి వెళ్ళిపోవాల్సిన అవసరం ఏమొచ్చిందామెకు?" అంటూ అడిగాను విస్తుపోతూ. "మీ అందరి దృష్టిలో నేను మంచి భర్తనే సార్. కానీ ఆమె దృష్టిలో మాత్రం నా స్థానం చాలా హీనమయినది. చిన్నప్పటినుంచి బాగా డబ్బున్న వాడిని పెళ్లి చేసుకొని, గొప్పగా బతకాలని కలలు కంది. తన అందాన్ని చూసి గొప్ప గొప్ప వాళ్ళంతా క్యూ కట్టేస్తారనే భ్రమలో చాలాకాలం గడిపేసింది. తన కలలు నిజం కాకపోయేసరికి, నాలాంటి అనామకుణ్ణి కట్టుకోవాల్సి వచ్చింది. నా ఉద్యోగం, నా సంపాదన ఆమెకు పూచిక పుల్లతో సమానం. ఎపుడూ ఏదో ఒక గొడవపెడుతూ నరకం చూపిస్తూ ఉంటుంది. ఎప్పటికయినా మారక పోతుందా? అనే ఆశతో ఆ గయ్యాళి భార్యతో వేగుతూ, ఎలాగో నెట్టుకొస్తున్నాను.

ఎప్పుడయినా ఆమెకు బుద్ధి చెప్పడానికి నాలుగు మాటలంటే విరుచుకు పడిపోయేది, "జంతువులతో పని చేసి, పని చేసి నువ్వు కూడా జంతువులాగే తయారయ్యావు. నువ్వు మనిషివి కాదు. మృగానివి" అంటూ ఈసడించుకుంటుంటే, నేను పడే బాధ ఎవరితో చెప్పుకోవాలి? అయినా సహించాను. కానీ నాకు ద్రోహం చేస్తుందని ఏనాడూ ఊహించలేదు. బాగా డబ్బున్న దూరపు బంధువొకడు తగలగానే, వాడితో పాటూ ఉడాయించేసింది. దాంతో నా పరువు పోయి, తల కొట్టేసినట్లయింది. చచ్చిపోవాలని అనిపించినా, నా ముసిలి తల్లి కోసం, నా బాబు కోసం ఆ ప్రయత్నం మానుకున్నాను" అని చెపుతుంటే, నా మనసెంతో బాధతో మూలిగింది. అతన్ని ఓదార్చడం తప్ప నేనేం చేయగలను?

★★★★★★★★

కొన్ని రోజుల తర్వాత, ఆఫీసు పనిమీద విజయవాడ వెళ్ళిన నాకు, సర్కిల్ ఇన్స్పెక్టర్ 'ప్రకాష్' నుంచి ఫోన్ వచ్చింది, తన స్టేషన్ కి ఒకసారి రమ్మంటూ. "నిన్ననే కలిసాం కదా? మళ్ళీ...ఇప్పుడేమిటి?" అని అడిగాను. "నువ్వు రా. చెప్తాను" అంటూ ఒత్తిడి చేసాడు. బయల్దేరక తప్పలేదు.

స్టేషన్ లోకి అడుగు పెడుతూనే, ఒక మూలన కూర్చుని ఏడుస్తున్న వసుమతిని చూసి నిర్ఘాంతపోయాను. ఆమె నన్ను చూసి, చప్పున తలదించేసుకుంది. ఎంతో గిల్టీగా ఫీలవుతుందని ఆమె ముఖమే చెపుతుంది. "వీళ్ళాయన మీ జూ లోనే పనిచేస్తున్నాడని చెపుతుంది. నువ్వెలాగూ ఇక్కడే ఉన్నావు కదా? ఎంక్వయిరీ చేద్దామని పిలిచాను. క్లాస్ మేట్ వి, ఫ్రెండ్ వి అని చనువు తీసుకున్నాను. ఏమీ అనుకోకు" అన్నాడు. "నిజమే. ఆమె భర్త రాఘవేంద్ర నా దగ్గరే పనిచేస్తున్నాడు. ఈవిడ ఇక్కడికెలా...?" అంటూ అడిగాను అనుమానంగా చూస్తూ.

"ఎవడో ఈమెను లేపుకొచ్చి, ఇక్కడొక లాడ్జిలో పెట్టాడు. పది రోజులు ఇద్దరూ బాగా జల్సా చేసారు. మోజు తీరగానే వాడు ఆమెను

వదిలేసి పరారయిపోయాడు. లాడ్జి బిల్లు కట్టమని ఓనర్, ఈమె మీద వత్తిడి తెచ్చాడు. ఈమె దగ్గర చిల్లి గవ్వ కూడా లేదు. ఆ విషయం చెప్పి, ఎంత మొత్తుకున్నా వాడు వదలలేకపోతే, మరో దారి లేక, బాల్కనీ నుంచి దూకి, ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తే, వాడు బెదిరిపోయి, మాకు కంప్లైంట్ ఇచ్చాడు. ఇదీ... జరిగిన సంగతి" అంటూ ముగించాడు.

'వసుమతికి తగిన శాస్తే జరిగింది' అనుకోలేకపోయాను. ప్రలోభానికి లోనయి, చక్కటి సంసారాన్ని చేతులారా నాశనం చేసుకున్న వసుమతి మీద జాలేసింది. "ఏమ్మా... ఇప్పటికయినా మంచేదో చెడేదో తెలుసుకున్నావా? పై పై మెరుగులకు ఆకర్షింపబడి, బంగారం లాంటి జీవితాన్ని చేజార్చుకున్నావు కదా?" అన్నాను మందలిస్తూ. "నిజమే సార్. చాలా పెద్ద తప్పు చేసాను. అంత మూర్ఖంగా ఎలా ప్రవర్తించానో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదు. ఆ సురేంద్ర గాడు నాకు మాయమాటలు చెప్పి, నా జీవితాన్ని నాశనం చేసేసాడు" అంటూ గట్టిగా ఏడవడం మొదలుపెట్టింది. "ఏడవకు. అయిందేదో అయింది. నాతో బయల్దేరు. మీ ఇంట్లో నేనే స్వయంగా దింపేస్తాను"అన్నాను. ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసి, నా వైపే చూస్తూ విస్తుపోయింది. 'అది సాధ్యమయ్యే పనేనా?' అని అడుగుతున్నట్లు అనిపించింది, ఆమె చూపులను బట్టి. "నీ భర్తను నువ్వు సరిగ్గా అర్థం చేసుకోలేదు. అతని గురించి నాకు బాగా తెలుసు. నువ్వతన్ని ఎంత ఇబ్బంది పెట్టినా, అతను నిన్నింకా ప్రేమిస్తూనే ఉన్నాడు. నోరు లేని జీవాలనే అంతగా ప్రేమిస్తాడే? స్వంత భార్యను ప్రేమించడా? ఎంతసేపూ 'మృగం లాంటి మనిషి' అంటూ వెక్కిరించే నీకు అతని హృదయాన్ని అర్థం చేసుకునే మనసు లేకపోయింది. మా జూ కి వచ్చి చూడు. జంతువులతో పరిచయం పెంచుకో. కొంతమంది మనుషుల కన్నా అవే మంచివని అర్థమవుతుంది" అన్నాను కాస్త ఆవేశంగా.

ఆ తర్వాత మా జూలో జరిగిన సంఘటన గురించి చెప్పి, "నీకన్నా ఆ ఆడపులే నయం. నీ స్వార్థం కోసం కన్న కొడుకుని సైతం వదిలేసి వెళ్ళిపోయావు. మరి ఆ మృగం ఏం చేసింది? తన కూనకు హాని కలుగుతుందన్న అనుమానం రాగానే, భద్రకాళిలా విరుచుకు పడింది. ఎంతకయినా తెగించింది. తన కూనకు ఏ అపాయం రాకూడదని తాపత్రయపడింది. అటువంటి తల్లిప్రేమ నీలో ఎక్కడుంది? ఎంత దిగజారిపోయావో ఒక్కసారి ఆలోచించుకో" అంటూ చివాట్లు పెట్టాను. పరుషమయిన నా మాటలతో 'చచ్చిన పామును ఇంకా చంపుతున్నానేమో!' అనిపించినా, ఆమెలో మార్పు రావాలని, కావాలనే అన్నాను.

పశ్చాత్తాపంతో ఆమె కుమిలి కుమిలి ఏడుస్తుంటే, 'ఆమె తప్పక దార్లో పడుతుంది. రాఘవేంద్ర జీవితం ఇక ప్రశాంతంగా సాగిపోతుంది' అన్న నమ్మకం నాలో కలిగేసరికి, నా మనసెంతో సేద తీరినట్లయింది.

(సమాప్తం)

NORTH AMERICAN TELUGU ASSOCIATION
NATA
NTERNET
Business Systems, Inc

# తెలుగు కళా సమితి
# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**


*Presents*

# స్వర రాగావధానం
## SWARA RAGAVADHANAM

**with**

*Gaana Vidya Praveena, Guinness Book Awardee*

**Vidwan Sri Garikapati Venkata Prabhakar**



# Save the Date

## 17th Sept. 2022 • 5pm

**Venue:**
**Woodrow Wilson Middle School, Edison, NJ.**

శ్రీ జి.వి. ప్రభాకర్ అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన గాయకులు. వీరు బాల్యంనుండే కచేరీలు ప్రారంభించారు. హైదరాబాదులో యస్. యస్. మ్యూజిక్ అకాడమీ ద్వారా చిన్నారులకి సంగీతం బోధిస్తున్నారు. ఇప్పటివరకూ వేలాదిమందికి శిక్షణ ఇచ్చారు. శ్రీ ప్రభాకర్ సంగీత దర్శకులు, ఆల్ ఇండియా రేడియో గాయకులు కూడా. వీరు శాస్త్రీయసంగీతంతో పాటు లలితసంగీతం, ఘంటసాల గీతాలు, సినీ సంగీతం, గజల్స్ పాడటంలో కూడా నిష్ణాతులు. భారతదేశంలోని అన్ని ప్రముఖ వేదికలపైన, అమెరికా, అబుదాబి, దుబాయ్. షార్జా వంటి పలుదేశాల్లో ప్రభాకర్ సంగీత ప్రదర్శనలిచ్చారు. పలు సన్మానాలు, బిరుదులు అందుకున్నారు.

**For additional information:**

Madhu Rachakulla: (201) 312 1305
Srinivas Cheruvu: (732) 447 6686
Jyothi Kamarasu: (609) 578 8606
Anu Dasari: (908) 907 1502
Bindu Yalamanchili: (908) 240 3167
Sreedevi Pulipaka: (610) 401 5458
Ravi Annadanam: (917) 355 5503
Sudha Devulapalli: (732) 331 9313
Naga Mahendar Velishala: (732) 429 6025

DIGITALAYA • +91-9246578478

# SOMIREDDY
LAW GROUP

## Our Services

Immigration
Litigation
Corporate Law
Criminal / Traffic
Personal Injury
Family Law
Wills, Trusts & Estates



www.somireddylaw.com

**New Jersey Office:**
5 Independence Way,
Suite 200, Princeton,
NJ 08540
Phone: +1 (703) 544-2200
Email: NJlegal@somireddaw.com

**Virginia Office:**
One Loudoun,
20745 Williamsport Pl, Suite 380 & 390,
Ashburn - VA 20147
Phone: +1 (703) 544-2200
Email: info@somireddylaw.com

Offshore Office Locations: Hyderabad, India

# MOVERS.Com



## Local Moving, Long Distance Moving, Auto Shipping or International Moving

### THE MOVERS.COM ADVANTAGE

Since 2001, we have seen the moving industry go through fundamental changes. This helped us perfect a platform for you to easily and securely request multiple quotes from vetted moving service providers. We also provide you with helpful guides and resources to take control of your move every step of the way.

### OUR MOVING SERVICES

Whether you're moving across the block or the globe, you will find the right services for your needs. Our network consists of local, long distance and international movers. We also offer services for any type of move, including auto transportation, small moves, truck rentals, storage, and moving labor.

### THE MOVERS.COM PHILOSOPHY

We help people move every day, so we know what a fair, hard-working, and professional mover is comprised of. Before a moving company joins our network, we check that they have fulfilled any state and federal regulatory compliances.



Vidya Garapati - CEO

**Call us for free Quotes**

**1-866-343-1243**